29 నుండి తిరుపతిలో హామాలీల 3వ రాష్ట్ర మహాసభలు

విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రభుత్వాలు అవలంబిస్తున్న హమాలి కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ పోరాటాలు చేసేందుకు జనవరి 29,30,31 తేదీలలో తిరుపతిలో హమాలిల 3వ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని జయప్రదం చేయాలని రైల్వే గూడ్స్ షెడ్ హమాలి వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు కేసి.బాదుల్లా, ఎస్.మహబూబ్ బాషా తెలిపారు. మంగళ వారం కడపలో రైల్వే గూడ్స్ షెడ్ కార్యాలయం వద్ద మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీగారి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్లుగా సవరణల చేసి కార్పొరేట్ కంపెనీలకు కార్మికులను బానిసలుగా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. దేశంలో వ్యవసాయ రంగం, నిర్మాణరంగం తర్వాత అతి పెద్ద రంగం హమాలీ రంగాన్ని గుర్తించకపోవడం బాధాకరంగా ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో రైల్వే గూడ్స్ షెడ్ హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్, చిన్న ఓబులేష్, గంగయ్య, సుబ్బారామ్, సూరి, నాగేంద్ర, రంగనాయకులు, మల్లి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చెన్నూరు : రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నగరంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుల్లగూర శ్రీనివాసులు నగరంలోని బాలుర అనాధ క్షేత్రాలయంలో అల్పాహారం ఏర్పాటు చేశారు. అనాధ క్షేత్రాలయంలో విద్యార్థులు మధ్య ఎస్సీ నాయకులు ఐటీడీపీ నాయకులు కలిసి విద్యార్థులతో కేక్ కట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు టి.రామాంజనేయులు, చెంద్రాయుడు, చెన్నూరి రాంప్రసాద్, నియోజకవర్గం అధ్యక్షుడు కె. మెరిన్ ప్రసాద్, కొర్రపాటి ప్రవీణ్ కుమార్, గణపతి, చెన్నూరు సుదర్శన్, యువత నాయకులు నామల రఘు,అంజి, చిట్టిబాబు, బాబురావు, దేవాంజనేయులు, రాంబాబు, సురేషు, వెంకట సుబ్బయ్య, విక్రమ్, పుల్లయ్య, సురేష్, రోశయ్య, శ్రీనివాసులు, బాలయ్య, రామచంద్ర,బాబు, నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే స్థానిక సూర్య హై స్కూల్లో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన పునస్కరించుకుని బ్లేస్సి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షులు పుల్లగుర శ్రీనివాసులు ఆధ్వర్యంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ బాషా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఓ వేణుగోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఐటీడీపి నరసింహ, కుళాయిస్వామి, నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు చెంద్రాయుడు, టి రామాంజనేయులు, గణపతి, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు కె మెరిన్ ప్రసాద్, రాంబాబు, సురేషు, చిట్టిబాబు, నామాల రఘు, చంద్ర,చెన్నూరి రాంప్రసాద్, చెన్నూరి సుదర్శన్, బాబురావు,గంగరాజు, శీను, శ్రీనివాసులు, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

యువగళం సమన్వయకర్తగా నంద్యాల వరప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్రకు సంబంధించిన ఏడు నియోజకవర్గాలకు సమన్వ యకర్తగా కడప జిల్లా, జమ్మలమడుగు తాలూకా, పోట్లదుర్తి గ్రామ నివాసి నంద్యాల వరప్రసాద్ రెడ్డి ని నియమిస్తున్నామని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డిప్పగారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం నగరంలోనీ గాయత్రి కళాశాల వద్దగల తమ కార్యాలయంలో ఎన్. ప్రసాద్ రెడ్డికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలోను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌బాబు పాదయాత్రలో ఏర్పాట్ల పరిశీలనతో పాటు సదుపాయాల కల్పనకూడ ఏర్పాటు చేస్తూ బాధ్యతాయుతంగా కార్యక్రమాలను నిర్వహించ వలసినదిగా తెలిపారు. అనంతరం ఎన్.వర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పార్టీకి చేసిన సేవలు గుర్తించి నాకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు అర్. శ్రీనివాస రెడ్డి, టిడిపి ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇన్చార్జి ఉక్కు ప్రవీణ్ కుమార్ రెడ్డి, టిడిపి తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కర్నాటి అమర్నాద్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు.

టీడీపీ ఇన్‌చార్జి నాగభూషణం తొలగింపు

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె మండల టీడీపీ ఇన్‌చార్జి గోటూరు నాగభూషణంను పార్టీ నుంచి తొలగించినట్లు ఆ పార్టీ వర్గీయులు వెల్లడించారు. పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి ఆదేశాల మేరకు తొలగించినట్లు వారు పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాలల్లో చురుగ్గా పాల్గొనకపోవడం, టీడీపీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించడం ఆమేరకు ఫిర్యాదుల నేపధ్యంలో అధిష్టానం నాగభూషణంపై చర్యలకు ఉపక్రమించినట్లు వారు తెలిపారు. నాగభూషణం స్థానంలో సింహాద్రిపురం మండలానికి చెందిన చిలకల మహేష్‌ను ఇన్‌చార్జిగా నియమించినట్లు వారు పేర్కొన్నారు. టీడీపీ నుంచి నాగభూషణంను తొలగించిన మాట వాస్తవమేనని మండల కన్వీనరు రామమునిరెడ్డి స్పష్టంచేశారు. పార్టీ నిబంధనలను అతిక్రమించే వారిపై అధిష్టానం చర్యలు తీసుకోకతప్పదని పేర్కొన్నారు.

ఒలంపియాడ్‌లో పూర్వికకు గోల్డ్‌మెడల్

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందులకు చెందిన తమ్మిశెట్టి పూర్వికకు సైన్సు ఒలంపియాడ్‌లో గోల్డ్‌మెడల్ లభించింది. స్థానిక స్వామి వివేకానంద పాఠశాల నందు మూడో తరగతి చదువుతున్న పూర్విక ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ విభాగం నందు జరిగిన పరీక్షలో అత్యంత ప్రతిభ కనబరిచింది. గత ఏడాది నవంబరులో సైన్సు ఒలంపియాడ్ పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాఫ్ ఇంటర్నేష నల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ విభాగంలో పూర్విక పాల్గొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించి పూర్విక గోల్డ్ మెడల్ సాధించడం పట్ల విద్యార్థిని తల్లిదండ్రులు, పాఠశాల కరస్పాండెంట్ అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేయడంతో పాటు మంగళవారం పాఠశాల నందు తమ్మిశెట్టి పూర్వికను అభినందించారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: నేడు మండల పరిధిలోని సోమిరెడ్డిపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న సచివాలయం-3 పరిధిలోని గంగిరెడ్డిపల్లె, నర్సన్నపల్లె, ఎస్సీకాలని, బీసీ కాలని. శ్రీరామ్‌నగర్ గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పాల్గొంటారని ఎంపీపీ వీరనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా సమస్యలను నేరుగా ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తెలుసుకొని పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. కావుల ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెల్లాలన్నారు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని ఆయన తెలిపారు.

ఘనంగా బాలికా దినోత్సవం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా అల్సిఫా కేంద్రం నందు జి.స్వర్ణ మెడికల్ ఆఫీసర్ రాధాకృష్ణ నగర్ యుపిఎస్సి, అలాగే 25వ డివిజన్ హెల్త్ సెక్రటరీ జే. కవిత అల్సిఫా కేంద్రమునకు విచ్చేసి జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అల్సిఫా వ్యవస్థాపకులు ఎస్. మహమ్మద్ రఫీ ప్రత్యేక ఉపాధ్యాయులు ప్రత్యక్ష పిల్లలు పాల్గొన్నారు. డాక్టర్ జి స్వర్ణ మాట్లాడుతూ సురక్షితమైన ప్రగతిశీల వాతావరణంలో సంతోషకరమైన ఆరోగ్యకరమైన ఆడపిల్లల కోసం మనమంతా కలలు కంటున్నామని, అయితే కొద్దిమంది దుర్మార్గుల చేతిలో నెలల పిల్లలనుండి పండు ముసలి వరకు అత్యాచారాన్ని గురవుతున్నారన్నారు. కావున మనమందర ము ఏ విధంగా సురక్షితంగా ఉండాలనేది వివరించారు. 25వ డివిజన్ హెల్త్ సెక్రటరీ జే కవిత మాట్లాడుతూ మానసిక దివ్యాంగ అమ్మాయిలు చాలా జాగ్రత్తగా ఉండా లన్నారు. ఈ కార్యక్రమంలో అల్షిఫా వ్యవస్థాపకులు మహమ్మద్ రఫీ మాట్లా డుతూ ఆడపిల్లలు ఏ విధమైన రక్షణ తీసుకోవాలని మానసిక దివ్యాంగులకు బాలికలకు అర్థమయ్యే విధంగా తెలిపారు.

జలసంరక్షన కోసం కృషి చేయాలి

విశాలాంధ్ర-లింగాల: జలసంరక్షణ కోసం అందరూ కృషి చేయాలని వాటర్ షెడ్ ప్రాజెక్టు డైరెక్టరు వెంకటరమణారెడ్డి అన్నారు. లింగాల మండలం బోనాల గ్రామంలో వాటర్‌షెడ్ ప్రాజెక్టు ద్వారా ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం రూ.8.37 లక్షల వ్యయంతో భోజనశాల నిర్మాణానికి మంగళవారం ఆయన భూమిపూజ చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రూ.585 కోట్లతో జలసంరక్షణ కోసం ఖర్చు చేస్తున్నారన్నారు. పెద్దకుడాల రైతుభరోసా కేంద్రంలో సిమెంటు బల్లల ఏర్పాటు కోసం రూ.90వేలతో ఖర్చు చేస్తున్నా మన్నారు. కార్యక్రమంలో సర్పంచు అనూరాధ, ఎంపీపీ అమృతారెడ్డి, జెడ్పీటీసీ పుష్ప, ఎంపీటీసీ కల్యాణి, ఎంపీడీఓ సురేంద్రనాథ్, వాటర్‌షెడ్ ప్రాజెక్టు డిప్యూటీ కమిషనరు శశిధర్‌రెడ్డి, అసిస్టెంటు డిప్యూటీ కమిషనరు సాగర్‌కుమార్‌రెడ్డి, డ్వామా పీడీ యధుభూషణంరెడ్డి, వైఎస్ అభినవ్‌రెడ్డి, బాబురెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటు పరం చేస్తే సహించం

విశాలాంధ్ర-జమ్మలమడుగు : 32 మంది ప్రాణాలు త్యాగాలతో సాధించుకునే ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేయాలనుకోవడం చాలా దుర్మార్గమైన విషయమని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పి సుబ్బరాయుడు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వి సుబ్బారెడ్డి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి చాంద్ బాషా పేర్కొన్నారు స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం పరిపాలన అధికారి ఇక్బాల్ భాషాకి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు షరీఫ్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు మనోహర్ బాబు శివారెడ్డి సిపిఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాదు సహాయ కార్యదర్శి లోకేష్ కొండాపురం రైతు సంఘం నాయకులు జేమ్స్ సుదర్శన్ రెడ్డి సిపిఐ నాయకులు దండు రవి గోపాల్ రమేష్ మారయ్య నాగరాజు సురేష్ భాష మహిళా సంఘం నాయకులు ప్రమీల సుజాత దస్తగిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మసీదులలో రాజకీయ జోక్యం తగదు: వీఎస్ ముక్తియార్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మసీదు కమిటీలలో రాజకీయ జోక్యం తగదని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్. ముక్తియార్ పేర్కొన్నా రు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ముక్తియార్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలోని జామ్మియామసీదు, మోడంపల్లె దర్గా, షా హుస్సేన్‌వల్లి దర్గా తదితర మసీదులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జోక్యం ఏమిటని ప్రశ్నించారు. మసీదులో రాజకీయ జోక్యం తగదన్నారు. అలాగే ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ఇటీవల మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో తెలుగుదేశం పార్టీని భూస్థాపితం చేస్తామని, తేదేపా జెండాను ఎరురనివ్వం అని, తమ వద్ద 8వేల మంది సైనికులు ఉన్నారని మాట్లాడటం సమంజసం కాదన్నారు. ప్రొద్దుటూరులో అసాంఘీక శక్తులు పెట్రేగిపోతున్నా యని, మట్కా జూదం, క్రికెట్ బెట్టింగ్ లకే కాక వైకాపాలో దొంగనోట్లు చలామణి చేస్తూ బెంగుళూరులో బొందిలి కార్పొరేషన్ డైరెక్టర్ రసపుత్ర రజనీ అక్కడి పోలీసులకు చిక్కిందని, ఈ మేరకు ఎఫ్ఐఆర్ కాపీని విలేకరులకు చూపించారు. దొంగనోట్ల ముఠా ప్రొద్దుటూరులో ఉందన్న అనుమానం వస్తుందన్నారు. వైసీపీలో ఇలాంటి పెట్టుకొని తేదేపా వారి గురించి విమర్శలు చేయడం వైసీపీ నాయకులకే చెల్లు అన్నారు. ఈ సమావేశంలో టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు ఖుతుబుద్దీన్, ఖలీల్‌బాష, బాబయ్య, పూలబాష, సాదక్ తదితరులు పాల్గొన్నారు.

యర్రగుంట్లలో గడపగడపకు ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే చొరవ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : నిత్యం ప్రజల మద్య తిరిగే జమ్మలమడుగు ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి మంగళ వారం పురపాలిక పరిధిలోని 18వ కౌన్సిల్ వార్డులో మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ వెంకటశివ, కోఆప్షన్ సభ్యులు చిన్న సేఠ్‌తో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన సమస్యలను అడిగి తెలుసుకుంటూ సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. వార్డులో కలియతిరుగుతూ ప్రతి ఒక్కరినీ పేరుపేరున పలుకరించడం కనిపించింది. వార్డు ప్రజల సమస్యలను ఆసాంతం ఆలకించిన ఎమ్మెల్యే వాటి పరిష్కారానికి వారిలో భరోసా నింపే ప్రయత్నం చేశారు. పర్యటనలో నేతలకు తేనేటి విందు ఇచ్చేందుకు పలువురు వైకాపా శ్రేణులు పోటీలు పడ్డారు. ఈ సందర్భంగా బాణాసంచా పేలుళ్లు పూలమాలలతో నేతలకు ఘన స్వాగతం లభించింది. పలువురు దుశ్శాలువలతో నేతలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ ఇన్‌చార్జి సురేంద్రారెడ్డితో పాటు మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్, ఆర్ఓ గంగిరెడ్డి, ఇతర అధికారులు, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆడపిల్లను కాపాడాలి

విశాలాంధ్ర-కాశినాయన : పుట్టింటికి ప్రాణ దీపం,.. మెట్టింటికి మణి దీపం ఆడపిల్ల అనే స్లోగన్ తో నరసాపురం పురవీధులలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. పుట్టిన ప్రతి ఆడ బిడ్డను రక్షించు... చదివించు... బాల్య వివాహాలు.. పూర్తిగా ఆపాలని.. ప్రతి ఒక్క తల్లి, తండ్రులు ఆడ పిల్లను చదివించాలని ఆమె కోరారు. ప్రతి ఒక్కరు ఆడ పిల్లను కాపాడాలని ఆమెకోరారు. గర్భస్థ శిశువులను గర్భం లోనే నిర్మూ లించడం నేరమణి ఆమె తె లిపారు. పి సి పి యన్ డి టీ యాక్ట్ ప్రకారం భ్రూణ హత్యలు నేరమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్యవిస్తరణ అధికారులు శ్రీనివాస రెడ్డి, సుబ్బరాయుడు, ఆరోగ్య పర్యవేక్షకులు బాలయ్య,నాగమణి,ఫార్మసిస్ట్ సుబ్బరాయుడు, ల్యాబ్ టెక్నీషియన్ సుబ్బరాయుడు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

బంగారుతల్లి పథకాన్ని పునరుద్దరించాలి.: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన బంగారు తల్లి పథకాన్ని పునరుద్ధరించాలని కాంగ్రెస్ మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారుతల్లి పథకం పేదలకు వరమన్నారు. పేద కుటుంబాలలోని బాలికలకు పౌష్టిహారం, ఆరోగ్య సంరక్షణ, బాలికా విద్యను ప్రోత్సహించడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులను ప్రోత్సహించడం, ఆడశిశువుల భ్రూణహత్యలను నివారించడం - ఇలా బహుముఖ ప్రయోజనాలతో బంగారుతల్లి పథకాన్ని ప్రారంభించా రన్నారు.ఈ పథకం క్రింద అడపిల్ల పుట్టిన వెంటనే రూ. 2500/-, మొదటి, రెండవ, మూడవ, నాల్గవ, ఐదవ పుట్టినరోజున రూ? 1500, ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది పుట్టినరోజున రూ. 2000/-, పదకాలను, పన్నెం డు పదమూడవ పుట్టిన రోజులను రూ. 2500/-, పదనాలుగు, పుట్టిన రోజున రూ. 3000/-, పదహేరు, పదిహేడవ పుట్టిన రోజున రూ.3500/-, పద్దెనిమిదవ పుట్టినరోజున రూ 4000/-చొప్పున అందజేస్తారన్నారు. అప్పటికి ఇంటర్మీడియట్ పూర్తయితే రూ 50,000/- అదనంగా ఇస్తుందన్నారు. చదువు కొనసాగిస్తే 19, 20, 21న పుట్టినరోజున రూ. 4000/- ఇస్తారు. అప్పటికి డిగ్రీ పూర్తయితే ప్రభుత్వం లక్ష రూపాయలు ఇస్తుందన్నారు. బహుళ ప్రయోజనాలున్న ఈ పథకాన్ని పునఃప్రారంభించాలని ఆయన సూచించారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన తప్పనిసరి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్ల పట్టణంలోని స్థానిక శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం సిబిఎస్‌సి స్కూల్‌లో అగ్ని ప్రమాదాలపైన అవగాహన కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వాహిచడానికి సహాయపడిన పోరుమామిల్ల అగ్నిమాపక శాఖ అధికారి వసంత్ నాయక్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తూ స్కూల్ కరెస్పాండెంట్ ఆర్.వి..రామకృష్ణ ఇటువంటి ప్రమాదాలు జరిగినపుడు ఎటువంటి భయాందోళనలు లేకుండా చాకచక్యంతో మెలిగి విపత్తుల నుండి బయట పడాలని అలాగే విద్యార్థి దశ నుంచే ధైర్య సాహసాలు అలవర్చుకోవాలి తెలిపారు. ఫైర్ ఆఫీసర్ వసంత్ నాయక్ మాట్లాడుతూ ప్రమాదాలు ఎన్ని రకాలుగా సంభవిస్తాయి,వాటిని ఎలా అరికట్టవచ్చునో డ్రిల్ ద్వారా కళ్ళకు కట్టినట్టుగా విద్యార్థులకు చూపించి చక్కని అవగాహన కల్పించారు. స్కూల్ డైరెక్టర్ ఆర్.కల్యాణి మాట్లాడుతూ మారుతున్న ఆధునిక ప్రపంచంలో ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ తప్పిదాలవల్లే జరుగుతున్నాయని ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా మెలిగినప్పుడే వాటిని నివారించొచ్చని తెలిపారు.ప్రిన్సిపల్ ఆర్.మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థులు అంతా స్కూల్ లో చూసినవి వారి వారి తల్లిదండ్రులతో చర్చించి అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా వ్యవహరించాలో వారికి అవగాహన కల్పించాలని ప్రమాదాలు జరిగిన వెంటనే అగ్నిమాపక శాఖ వారికి 101 నెంబర్ ద్వారా సమాచారం అందచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇంచార్జెస్ కేశవ రాయుడు,ఆడమ్ మరియు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా స్థిరపడాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : మహిళలు జీవితంలో ఆర్థికంగా స్థిరపడాలన్నారు, మహిళా సంరక్షణ కన్వీనర్ సాగరిక పేర్కొన్నారు. మంగళ వారం నాడు స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా సంరక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సాగరిక మాట్లాడుతూ మహిళలు శారీరికంగా మానసికంగా దృఢంగా ఉండాలని పిలుపునిచ్చారు. మహిళలు రాణించని లేదన్నారు. ఒకప్పుడు ఇంటికే పరిమితమైన మహిళలు నేడు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని ఆమె తెలిపారు. ఒంటరిగా మహిళలు ప్రయాణించేటప్పుడు దిశ యాప్‌ను ఉపయోగించాలన్నారు. దిశ యాప్‌నీ వెంట ఉంటే మీ వెన్నంటే భద్రత అవుతుందని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి, మరియు మహిళా సంరక్షణ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో మళ్లీ సీఎం జగనే రావాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ప్రజలు ఎన్నుకుంటారని రాష్ట్రంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సుభాన్‌భాష 33 వ డివిజన్ ఇంచార్జ్ గౌస్ బాషా చాక్లెట్ 34వ డివిజన్ ఇంచార్జ్ ఆలీ అక్బర్ 35వ డివిజన్ కార్పొరేటర్ షంషీర్లు తెలిపారు. రాజస్థాన్లోని అజ్మీర్లో జరుగుతున్న ఉరుసు కార్యక్రమంలో పాల్గొని గంధం చాందర్ సమర్పించి ఆంధ్రప్రదేశ్ ప్రజలు వైఎస్ఆర్సిపి నాయకులు ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జీవించాలని ప్రార్థించామని తెలిపారు. ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష వచ్చే ఎన్నికల్లో మరింత ఘన విజయం సాధించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరామన్నారు. మేయర్ సురేష్ బాబు త్వరగా కోలుకొని ప్రజలకు చేరువై మునపటి లాగే ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ కొరకు అహర్నిశలు కృషి చేయాలని ఆ దేవుడు ఆయనకు ఆయురారోగ్యాలు సమర్పించాలని కోరామన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

విశాలాంధ్ర - వల్లూరు : వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అభివృద్ధి ఎక్కడ కనబడట్లేదని టిడిపి మండల కన్వీనర్ లేబాక నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.టిడిపి పార్టీ పిలుపు మేరకు వల్లూరు మండలంలోని టీజీ పల్లి గ్రామంలో నియోజకవర్గ పుత్తా నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు ' ఇదేం కర్మ మన రాష్ట్రానికి ' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షుడు ప్రజలతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చాక సామాన్యుడు బతికే పరిస్థితి లేకుండా నిత్యావసర వస్తువుల ధరలు ఎక్కడ లేని విధంగా పెరిగాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టి రాఘవరెడ్డి, రామచంద్రారెడ్డి ఎల్ఎంఆర్ శివకేశవరెడ్డి, దస్తగిరి వెంకటసుబ్బయ్య, పుల్లయ్య రామసుబ్బయ్య, చంద్ర శ్రీనివాసులు, పాల్గొన్నారు.

ఉక్కు ప్రైవేటుకరణను ఆపాలి: సీపీఐ

విశాలాంధ్ర-పులివెందుల: విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా కడప జిల్లా ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసి బాదుల్లా, సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట్రాములు మాట్లాడుతూ ప్రజల బలిదానాలతో రైతుల త్యాగాలతో ప్రజా ప్రతినిధుల రాజీనామాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని నేడు బిజెపి మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అమ్మకానికి పెట్టడం దారుణమన్నారు. మోడీ కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలను వ్యతిరేకించే పద్ధతిలో జగన్ ప్రభుత్వం లేకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర పరిధిలో కీలకంగా ఉంటూ, లాభాల్లో ఉన్న ఇంత పెద్ద భారీ పరిశ్రమను ఆదానికి అమ్మడానికి సిద్ధమైందంటే బిజెపి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వడం శోచనీయమన్నారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఆలోచించాలని తెలిపారు. అనంతరం వారు ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ తొండూరు మండల కార్యదర్శి మురళి, వేముల మండల కార్యదర్శి చాంద్బాషా, ఏఐఎస్ఎఫ్ పులివెందుల నాయకులు బాబు, శ్రీను, ఈశ్వరయ్య, ఏఐటీయూసీ మాబ్జాన్, హరీఫనా, లక్ష్మీదేవి, రసూల్ బాషా, పాల్గొన్నారు.

లిప్ ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కాశినాయన: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలలో ప్రవేశ పెట్టిన అభ్యసనాభివృద్ధి కార్యక్రమ ము (లిప్)ను విజయవంతం చేయాలని కాశినాయన మండల లిప్ పర్యవేక్ష కులు డి.ఆర్.పి. కె. గంగయ్య పిలుపునిచ్చారు. మంగళవారం కాశినాయన మండలకేంద్రము అయిన నరసాపు రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6, 7,8 తరగతులు బోధించే సోషియల్, గణితము, సైన్సు ఉపాధ్యాయులకు లిప్ కార్యక్రమంపై శిక్షణ నిచ్చారు. ఈ శిక్షణలో డి.ఆరి.పి. గంగయ్య మాట్లాడుతూ విద్యార్థులు కనీస అభ్యసన స్థాయిలు సాధించే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో సి.ఆర్.పి. రవి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్, ఉపాధ్యాయులు వాకా చంద్రశేఖర్, శివప్రసాదరెడ్డి, శివమోహన్ రెడ్డి, పీరయ్య,బ్రహ్మయ్య పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు కేరాఫ్ అడ్రస్ ఎమ్మెల్యే రాచమల్లు : టీడీపీ

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లు రాంప్రసాద్ రెడ్డి అసాంఘిక కార్యకలాపాలకు కేరాఫ్ అడ్రస్ గా ఉన్నారని టిడిపి ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం గాయత్రీ టవర్స్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాచమల్లు కనుసన్నలలో మట్కా, ఎర్రచందనం స్మగ్లింగ్, గ్యాంబ్లింగ్, క్రికెట్ బెట్టింగ్ కొనసాగుతూ ఉన్నాయని పేర్కొన్నారు. రాచమల్లు అనుంగ శిష్యురాలు రసపుత్ర రజని రూ. 4. 17 లక్షల 500 దొంగ నోట్లతో కర్ణాటక పోలీసులకు ఈనెల 19న పట్టుబడిందని తెలిపారు. గతంలో ప్రొద్దుటూరులో ఐపి పెట్టిన ఘనత ఆమెది అన్నారు. ఇలాంటి రజనీకి ఎమ్మెల్యే ఏపీ బొందలి కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమింప చేశారని విమర్శించారు. రాచమల్లు, ఆయన బంధువుల ద్వారా ఎలాంటి ఆర్థిక కార్యకలా పాలలో భాగస్వాములైన వారు ఒకసారి డబ్బు నోట్లోను పరిశీలిం చుకోవాలని సూచించారు. వీరు దొంగ నోట్లు ఎక్కువగా ఇస్తున్నా రని హెచ్చరించారు. సమావేశంలో కర్నాటి అమర్నాథ్ రెడ్డి, జియవుద్దిన్, పాల్గొన్నారు.

మట్కా బీటర్లు అరెస్ట్ ..నగదు స్వాధీనం

విశాలాంధ్ర- జమ్మలమడుగు: జమ్మలమడుగు పట్టణంలో మట్కా బిటర్ల ను అరెస్ట్ చేసి పోలీసులు రూ.63450 నగదును స్వాధీనం చేసుకున్నారు. జమ్మలమడుగు పట్టణ సీఐ సదాశివయ్య తెలిపిన వివరాల మేరకు సాయంత్రం బీసీ కాలనీ వద్ద ఉన్న నల్ల గ్రౌండ్ వద్ద జమ్మలమడుగు టౌన్ కు సంబంధించిన రెడ్డయ్య, కమాల్ బాషా, మార్క్, తిరుపతయ్య, శేఖర్, చిన్న ఒబులు, లక్ష్మి ప్రసన్న, ప్రభావతి, సరోజమ్మ అను వారు మట్కా జూదం అడుచూ పట్టుబడ్డారు. అమాయకులైన ప్రజలవద్ద ఆశ చూపి డబ్బు సేకరించి మట్కా పట్టిలను బిసి కాలనిలోని నల్ల గ్రౌండ్ స్థలం వద్దకు తెచ్చి ప్రొద్దుటూరుకు చెందిన పల్లె ప్రమీలమ్మ, దస్తగిరిపేట అను ఆమెకు సదరు మట్కా పట్టీలను రూ.63,450 ల డబ్బును ఇస్తుండగా సమాచారం అందుకున్న జమ్మలమడుగు పట్టణం పోలీసులు వారిపై రైడ్ చేసి అరెస్టు చేశారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

బిజెపి ప్రైవేటీకరణ విధానాలను అడ్డుకుందాం

విశాలాంధ్ర-బద్వేల్ : రాష్ట్ర సమితి ఇచ్చినటువంటి పిలుపులో భాగంగా బద్వేల్ రెవిన్యూ డివిజన్ నందు సిపిఐ ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం ఆర్డీఓ ఆకుల వెంకటరమణకి వినతి పత్రం అందజేస్తున్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగ సుబ్బారెడ్డి వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమ సాధన కోసం గతంలో 32 మంది ప్రజల బలిదానాలతో, 26 వేలమంది రైతుల త్యాగాలతో, 67 మంది శాసనసభ్యులు, 7 గురు పార్లమెంటు సభ్యుల రాజీనామాలతో 'ఆంధ్రుల హక్కు- విశాఖ ఉక్కు' సాధించబడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మద్దతు లేకపోయినా, సొంత గనులు కేటాయించకపోయినా నిర్విఘ్నంగా నడుస్తున్నాయి అన్నారు. ఏకపక్ష నియంతృత్వ పోకడకు, కార్పొరేటు కంపెనీలైన పోస్కో, ఆదాని, అంబానీలకు లాభాలు చేకూర్చటానికి ప్రజల ఆస్తులను తెగనమ్మే చర్యకు చరమగీతం పాడటానికి 2023 జనవరి 30న విశాఖలో లక్షమందితో "కార్మిక మహాగర్జన జరుగుతున్నది. ఈ ఉద్యమానికి బాసటగా నిలిచి బి.జె.పి. ప్రభుత్వంపై రణభేరి మోగించడానికి రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో కలెక్టరు ఆఫీసుల ఎదుట నిరసన కార్మికులు, ఇతర ప్రజాసంఘాలు, రాజకీయ పక్షాలు పాల్గొని కేంద్ర ప్రభుత్వ కండ్లు తెరిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ బషీరునిసా, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్, శ్రీరాములు, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్ష కార్యదర్శులు జీఎల్ నరసింహ, పీవీ రమణ, సిపిఐ ఏరియా కార్యదర్శి బకరయ్య, సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు, పట్టణ కార్యదర్శిబాలు,జిల్లా సమితి సభ్యులు పడిగ వెంకటరమణ, ఏఐటీయూసీజిల్లా కార్యదర్శులు శ్రీరాములు పిడుగు మస్తాన్, బద్వేల్ ప్రాంత అధ్యక్ష కార్యదర్శులు జిఎల్ నరసింహ పివి రమణ, ఏరియా కార్యవర్గ సభ్యులు సంజీవ్ బద్వేలు రూరల్ కార్యదర్శి ఇమ్మానుయేలు, గోపవరం మండల కార్యదర్శి పెంచలయ్య, బి కోడూరు మండల కార్యదర్శి ప్రసాద్,ఏఐటీయూసీ, నాయకులు నాగేష్,రవీంద్ర వెంకటసుబ్బయ్య, నాగ సుబ్బయ్య, సుబ్రహ్మణ్యం, పాండు, మూరా లక్ష్మమ్మ, షాహిదా, సుబ్బరాయుడు కాకి మల్ల సుబ్బరాయుడు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



పేదలకు దక్కేనా..!

- త్వరలో అసైన్డ్ భూముల పంపిణీకి సన్నాహాలు
- దరఖాస్తులు స్వీకరించిన రెవెన్యూ యంత్రాంగం
- బకాసురుల గుప్పిట్లో ప్రభుత్వ భూములు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : వ్యవసాయ సాగు భూముల కోసం ఎన్నో ఏళ్లుగా నిరుపేదలు నిరీక్షిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఇటీవలి కాలంలో ప్రభుత్వాలు భూములను పంపిణీ చేయడం లేదు. చాలా ఏళ్లుగా ఈ ప్రక్రియ ఆగిపోయి తాజాగా ఎట్టకేలకు అసైన్డ్ కమిటీలు ఏర్పాటు చేసి భూములు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావించి ఆ మేరకు రెవెన్యూ శాఖకు సంకేతాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఆశావహులు అధికార పార్టీ నేతలను ప్రసన్నం చేసుకొనే ప్రయత్నంలో మునిగిపోయారు. ఇప్పటికే మరో వైపు ఆక్రమిత భూమి తమ ఆధీనంలో ఉందని తమకే డీకేటీ పట్టాలు ఇవ్వాలని రెవెన్యూ అధికారులపై కొంత మంది చోటామోటా రాజకీయ నాయకులు ఒత్తిడి తెస్తున్నారు. అందులో భాగంగా రెవెన్యూ కార్యాలయాల వద్ద వీరి సంచారం అధికమైంది. సారవంతమైన భూములను బినామీల పేరిట కొట్టేయాలని పైరవీలు సాగిస్తున్నారు. ఇప్పటికే నేతలు రంగంలోకి దిగి తమ వారికి పట్టాలు వచ్చేలా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పారిశ్రామిక ప్రాంతంగా గుర్తింపు పొందిన ఎర్రగుంట్ల మండల సరిహద్దు మండలాలైన వీరపునాయునిపల్లె, కమలాపురం పరిధిలో సుమారు 1100 ఎకరాల ప్రభుత్వ బంజరు గుట్ట భూమి ఉన్న విషయం విదితమే. ఒక్క ఎర్రగుంట్ల మండల పరిధి వైకోడూరు గ్రామ సమీపంలో సర్వే నెంబరు 756/2లో 494.68 ఎకరాల ప్రభుత్వ బంజరు గుట్ట భూమి ఉన్నట్లు రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. ఈ ప్రాంతంలోని వీరపునాయునిపల్లె, కమలాపురం మండలాల పరిధిలోకి వచ్చే మరో సుమారు 600 ఎకరాల వరకు ప్రభుత్వ పోరంబోకు భూములు ఉన్నాయి. ఇందులో ఇప్పటికే సుమారు 600 ఎకరాలకు పైబడి అన్యాక్రాంతం అయ్యాయి. కొంతమంది వీటిని ఆక్రమించుకొని సరిహద్దులు ఏర్పరచుకోవడంతో పాటు బోర్లు తవ్వి విద్యుత్ కనెక్షన్లు పొంది వ్యవసాయాన్ని ప్రారంభించారు. భూ ఆక్రమణలపై పత్రికల్లో కథనాలు రావడంతో ఎర్రగుంట్ల రెవెన్యూ యంత్రాంగం అక్కడికి వెళ్లి పరిశీలించిందే తప్ప ఆక్రమణదారుల నుండి భూమికి విముక్తి కల్పించలేదు. దీంతో వారు దర్జాగా ఎకరాలకు ఎకరాలు తమ ఆధీనంలో ఉంచుకొని ఒక్కో ఎకరాను రూ.8నుండి రూ.10లక్షల మేర విక్రయించేందుకు కూడా సిద్ధపడుతున్నారంటే ఇక్కడి పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. అధికారికంగా పట్టాలు లేకపోయినప్పటికీ అనధికార క్రయ విక్రయాలకు తెరలేపడం ఆశ్చర్యం కలిగించకమానదు. ఇదిలా ఉండగా తాజాగా ప్రభుత్వం అసైన్డ్ భూముల పంపిణీ పేరిట దరఖాస్తులు స్వీకరించడంతో ఎర్రగుంట్ల రెవెన్యూ కార్యాలయంలో ఇప్పటి వరకు 958 మంది తమ దరఖాస్తులను సమర్పించుకోవడం గమనార్హం. అయితే ఇందులో మరో కోణం దాగి ఉంది. ఎవరైతే ఇప్పటికే సదరు భూములను ఆక్రమించుకొని ఉన్నారో వారే తమ సమీప బంధువులు, కుటుంబాల పేరిట దరఖాస్తులు చేసి ఉండడం విశేషం. ఎలాగోలా బినామీల పేరిట అయినా డికెటి పట్టాలను సొంతం చేసుకోవడం ద్వారా తమ ఆధీనంలోని భూమిని తమదేననిపించుకోవాలన్న తాపత్రయం వీరిలో స్పష్టంగా కనిపిస్తోంది. ఎర్రగుంట్ల మండలం కోడూరు గ్రామ సమీపంలోని ప్రభుత్వ భూములను సమీప గ్రామాలకు చెందిన పలువురు చోటానేతలు ఆక్రమించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడి భూములను సమీపంలోని గ్రామానికి చెందిన ఓ మండలస్థాయి నేత ఏకంగా వంద ఎకరాలను ఆక్రమించుకొని ఉద్యానపంటలను సాగుచేస్తుండడం ఈ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. అలాగే ఓ వ్యక్తి సుమారు 50 ఎకరాలు, మరో వ్యక్తి 40, ఇంకో వ్యక్తి 15, మరో వ్యక్తి 15, ఇంకో వ్యక్తి 20, మరో వ్యక్తి 40, ఇలా చెప్పుకుంటూ పోతే చేంతాడంత జాబితా ఉంది. ప్రస్తుతం వీరిలో అధికార పార్టీ చోటా, మోటా నేతలు కొందరైతే ఇంకొందరు విపక్ష పార్టీకి చెందినవారై ఉండడం కొసమెరుపు. వీరంతా అటు అధికార పార్టీ నేతల, అధికారుల ప్రసన్నం కోసం ప్రదక్షిణలు చేస్తున్నారు.

పేదలకు అందేనా: ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం భూ పంపిణీకి చర్యలు ప్రారంభించడంతో నిరుపేద వ్యవసాయ కూలీలు తమకు భూములు దక్కేనా అని ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వాలు భూ పంపిణీలో నిరుపేదలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. కానీ ఇక్కడ దరఖాస్తు చేసుకున్న వారిలో చాలా మంది ఇప్పటికే భూములు కలిగి ఉన్నవారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో పేదలకు భూ పంపిణీ చేసే ప్రక్రియ కనుచూపు మేరలో కనిపించడం లేదన్న వాదన బలంగా వినిపిస్తోంది. రాజకీయ సిఫారసులతోనే డీకేటీ పట్టాలు తయారవుతాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూమి కోసం, భుక్తి కోసం చాలా మంది అన్నార్థులు అల్లాడిపోతున్న నేటి సమాజంలో భూ పంపిణీప్రక్రియ సజావుగా సాగితే ఫలితం ఉంటుంది. లేనిపక్షంలో ప్రభుత్వ భూములను సైతం పెద్దలకే సొంతం చేసినట్లు అవుతుందని చెప్పవచ్చు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అధికార పార్టీ నేతలు తమ సిఫారసుల మేరకే డీకేటీలు ఇవ్వాలని రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం.

విద్యార్థినులకు రాజ్యాంగంపై అవగాహన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నియోజకవర్గంలోని అలీషా స్కూల్ నందు ఉమెన్స్ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మైనారిటీస్ వెల్ఫేర్ ఆర్గనైజషన్ జిల్లా అధ్యక్షుడు మన్సూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగంపై, ఇంజనీరింగ్ విద్యపై, కడప నియోజకవర్గ సీనియర్ నేత, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ పాల్గొని ప్రసంగించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులకు చదువు ఎంతో ముఖ్యమని ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆయన ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో అలీషా స్కూల్ అధ్యక్షులు మజాహర్ అలీఖాన్, సెక్రటరీ ఖలీముద్దీన్, ట్రెసరర్,సెక్రటరీ జిలాని, కేఎల్ఎం కాలేజ్ ప్రిన్సిపాల్,తదితరులు పాల్గొన్నారు.

లిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రభుత్వం అమలు చేస్తున్న లిపి కార్యక్రమాన్ని విజయంతం చేయాలని లిపి మానిటరింగ్ పరిశీలకులు చెరుకూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 6, 7. 8. తరగతులు బోధించే ఉపాధ్యాయులకు (మ్యాథ్స్, సోడియల్ సైన్సు రక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ చదవడం, రాయడంలో 6, 7, 8, తరగతుల విద్యార్థులు ఇంకా వెనుక బడి ఉన్నారని విషయాన్ని వివిధ సర్వేల ద్వారా ప్రభు త్వం గుర్తించిందన్నారు.ఇందు కోసం రాష్ట్ర, జిల్లా , మండల స్థాయిలో అధికారులను ప్రభుత్వం నియమించిందన్నారు. ముఖ్యంగా పిల్లలు, చదవడం, రాయ డంలో ముందడుగు వేసేలా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిర్ఆర్పిలు ప్రకాష్ రెడ్డి, కళ్యాణి, నాగారాణి పాల్గొన్నారు.

ప్రజలందరికీ రక్షిత మంచినీరు

విశాలాంధ్ర-లింగాల: ప్రజలకు రక్షిత మంచినీరు సరఫరా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వైసీపీ నాయకుడు వైఎస్ అభినవ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బోనాల గ్రామంలో సుమారు రూ.6లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్‌ప్లాంటును మంగళవారం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రక్షిత మంచినీరు అందించేందుకు పాడా నిధులు ఖర్చు చేస్తార న్నారు. కార్యక్రమంలో సర్పంచు అనూరాధ, వైసీపీ నాయకు లు గోపాల్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, ఎంపీడీఓ సురేంద్రనాథ్ గ్రామస్థులు పాల్గొన్నారు.

మహాకుంభ నివేదన సమర్పణ

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణములోని తూర్పు ఆంజనేయస్వామి ఆలయ వద్ద ఉన్న భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో వీరభద్రునికి మంగళవారం మహా కుంభ నివేదనను అర్పించారు. ఆలయ చైర్మన్ గూడూరు గురు ప్రసాద్ ఆధ్వర్యంలో వీరభద్ర స్వామికి ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు అర్చకులు బసవరాజు స్వామివారికి మహా కుంభ నివేదనను అర్పించి ఖడ్గ మంత్రాన్ని జపించారు. స్వామివారికి ప్రత్యేక నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం మహా మంగళారతులు పట్టారు అనంతరం భక్తులకు మహా ప్రసాదాన్ని పంచి పెట్టారు. ఈ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పాదయాత్రతో టీడీపీ అధికారంలోకి రావడం కల

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రతిపక్ష నేత చంద్రబాబు ఆయన తనయుడు లోకేష్ పాదయాత్ర కాదు కదా పొర్లు దండాలు పెట్టినా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాదని వైసీపీ రాష్ట్ర కార్యదర్శిఅఫ్జల్ ఖాన్ అన్నారు. మంగళవారం స్థానిక వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాదయాత్ర అనేది ఒక వైయస్ కుటుంబానికె పేటెంట్ హక్కు అని అన్నారు. జిల్లా పై ఇలాంటి ఏహ్య భావన ఉన్నతండ్రి కొడుకులు ఏ మొఖం పెట్టుకొని జిల్లాలో పర్యటిస్తున్నారని ప్రశ్నించారు.అధికారంలో ఉన్నప్పుడు జిల్లాకు ఏమి చేయకుండా ఇప్పుడు ఎన్నికలను సమీపించేసరికి జిల్లా పర్యటనల కోసం రావడం సిగ్గుచేటన్నారు. జిల్లా ప్రజలు ఎప్పటికీ టిడిపిని నమ్మబోరని తెలిపారు.

హెల్మెట్, సీట్ బెల్టు తప్పక ధరించాలి

విశాలాంధ్ర-కడప క్రైం : హెల్మెట్, సీటు బెల్టు ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ అన్బురాజన్ పేర్కొన్నారు. హెల్మెట్, సీటు బెల్టు ధరించడం వల్ల విలువైన ప్రాణాలను సురక్షితంగా ఉంచుకోవచ్చన్నారు. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ పై పత్రికా ప్రకటన విడుదల చేశారు. గ్రామాల సందర్శన సమయంలో నిర్వహించే గ్రామ సభల్లో ఫ్యాక్షన్, మట్కా సైబర్ నేరాలు తదితర అంశాలుతో పాటు రోడ్డు భద్రతపై ప్రజలను చైతన్యం చేస్తున్నట్టు జిల్లా ఎస్.పి తెలిపారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కార్లు, జీపులు నడిపే వారు తప్పనిసరిగా సీటు బెల్టు వేసుకోవాలని ఎస్.పి తెలిపారు. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే ఆ కుటుంబాలు ఆసరా కోల్పోయి రోడ్డున పడుతున్నాయని గుర్తించాలన్నారు.జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రహదారి భద్రత వారోత్సవాల నేపథ్యంలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్.పి తెలిపారు.

జాతీయ బాలికా దినోత్సవం

విశాలాంధ్ర - చెన్నూరు : స్థానిక సిఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎమ్ డిగ్రీ పీజీ కళాశాలలో జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్క రించుకుని ఏర్పాటు చేసిన సభలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. పల్లా కృష్ణ మాట్లాడుతూ జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 24న నిర్వహించడం జరుగుతుందని, సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక అంశాలపై వారికి అవగాహన కల్పిస్తూ చైతన్య పరచడం ద్వారా వారిని మరింత బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని, తద్వారా వారు భవిష్యత్తులో మహిళా సాధికారత దిశగా పయనిస్తారన్నారు. వాణిజ్య శాస్త్రం అధ్యాపకురాలు టి.రత్నకళ మాట్లాడుతూ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ యొక్క ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. డా.బి.వి. అనంతరాము మాట్లాడుతూ సమాజంలో బాలికలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారికి మనం చేయూత అందించినపుడే ఎదుగుదల ఉండడంతో సమాజంలో మార్పు వస్తుంది అని అన్నారు. డా. జి. వినోద్ కుమార్ మాట్లాడుతూ మనుషుల ఆలోచనా విధానంలో మార్పు వచ్చినప్పుడే సమసమాజ పరిస్థితులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్స్ టీ.ప్రవలిక, యం.ప్రవలిక ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

మానవతా దృక్పథంతో దాతలు ముందుకు రావాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆపదలో ఉన్న వారికి సహాయం చేసేందుకు ప్రతి ఒక్కరు తమకు తోచినంత సహాయం చేసి ఆదుకునేందుకు ముందుకు రావాలని నాగులపాటి సోమేశ్వర రావు అన్నారు. కడప నగరంలో కాజా మొహిద్దిన్ అనే 70 సంవత్సరాల చెవిటి మూగ అంగవైకల్యంతో పేదరికంలో బాధపడుతున్న ఇటువంటి వారికి స్వచ్ఛందంగా బాధితులు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు. ఖాజా మొహిద్దిన్ విషయం తెలియగానే నా వంతు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఖాజా మొహిద్దిన్ మాట్లాడుతూ సహాయంకోసం అడుగగా వెంటనే స్పందించి మదర్ థెరిస్సా ఫర్ డేఫ్ రీచ్ సొసైటీ, కృష్ణా జిల్లా జనరల్ సెక్రెటరీ నాగులపాటి సోమేశ్వరరావు నాకు డబ్బు రూ.1000 25 కేజీలు బియ్యం ప్యాకెట్ వితరణగా ఇవ్వడం జరిగింది. అందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అక్బర్‌బాషా, జగదీష్ కుమార్ పాల్గొన్నారు.

రైతన్నలకు మరిన్ని విశిష్ట సేవలు : చైర్మన్ చిన్నప్ప

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక మార్కెట్‌యార్డు కమిటీ ద్వారా రైతన్నలకు మరిన్ని విశిష్ట సేవలందిస్తామని చైర్మన్ గోటూరు చిన్నప్ప స్పష్టంచేశారు. స్థానిక మార్కెట్‌యార్డు కార్యాలయంలో మంగళవారం డైరెక్టర్లతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. మరీ ముఖ్యంగా చీనీ రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిల ఆదేశాల మేరకు ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి సూచనల ప్రకారం చీనీకాయల మండీలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులను అన్ని విధాలా ఆదుకుంటున్న సీఎం జగన్‌కు అందరూ అండగా నిలవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డి, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఖిద్మత్ బ్యాంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులోని జిన్నారోడ్డులో ఏర్పాటుచేసిన ఖిద్మత్ మల్టి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ బ్యాంక్‌ను ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పేదల యొక్క అవసరాన్ని గుర్తించి వడ్డీ లేకుండా రుణం అందించడం ఎంతు ఆనందదాయకం అన్నారు. ప్రతి ముస్లిం జకాత్ చేయాల్సి ఉందన్నారు. తాను సంపాదించిన ధనంలో కొంత పేదల కోసం ఖర్చు చేయాల్సి ఉందన్నారు. ఈ ఖిద్మత్ బ్యాంక్‌లో తాను కూడ రూ.2లక్షలు పేదల కోసం డిపాజిట్ చేస్తానని తెలిపారు. జమాతె ఇస్లాం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ ఖిద్మత్ బ్యాంక్ రాష్ట్రంలో 8వ బ్రాంచ్‌ను ప్రొద్దుటూరులో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా 41బ్రాంచ్‌లు ఉన్నాయని అన్నారు. దాదాపు 7వందల కోట్ల రూపాయలు టర్నోవర్ జరుగుతున్నదని తెలిపారు. హజ్ కమిటీ చైర్మెన్ గౌసెలాజం, రాష్ట్ర జనరల్ సెక్రటరీ కరీముద్దీన్, మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మిదేవి, టౌన్‌బ్యాంక్ వైస్‌చైర్మెన్ మహమ్మద్‌గౌస్, కౌన్సిలర్ గౌస్, ఇర్ఫాన్, కమాల్‌బాష తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కొనసాగింపు హర్షణీయం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ పొడిగిస్తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం సబ్ ప్లాన్‌ను మరో పదేళ్లు పొడిగించడం హర్షణీయం అని వైస్సార్సీపీ దళిత నాయకులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పల్లెకొండు సంపత్, మహిళా నాయకురాలు చైతల్య ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డ్ వద్ద ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. వారు తెలుపుతూ గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సబ్ ప్లాన్‌ను అమలు చేశారు. తర్వాత వచ్చిన వారు దీనిని నీరుగార్చారన్నారు. ప్రస్తుతం సీఎం వైఎస్ జగన్ యస్సి ఎస్టీ లకు ఆర్థిక పరిపుష్టిని పెంచి అండగా నిలిచేందుకు సబ్ ప్లాన్‌ను మరో పదేళ్లు పొడిగిస్తూ ఆర్డినెన్స్ జారీ చేసి మరోసారి దళితులపై ఉన్న ప్రేమను రుజువు చేసుకున్నారని సీఎం వైఎస్ జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కార్పొరేటర్ చెన్నయ్య, యస్సి సెల్ నగర అధ్యక్షులు చైతన్య, బుడగ జంగం నాయకులు పస్తం అంజి, యస్సి నాయకులు శ్యాంసన్, బండి రమణ, బల్లి చిన్ని, రాజా, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు రామకృష్ణ, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

వివేకానందలో బేటీ బచావో-బేటి పడావో

విశాలాంధ్ర-వేంపల్లె: స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించా రు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను సారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కుమారి మాట్లాడుతూ బాలికలు వారి జీవితంలో సంరక్షణ విలువలను గుర్తించి భావితరాలకు సత్ప్రవర్తనతో కూడిన విజ్ఞానాన్ని అలవర్చుకోవాలన్నారు. సమాజంలో జరిగే విపత్తులను గుర్తించి వాటి నుండి స్వేచ్ఛ పొందడానికి ఉపయోగపడుతుందని వివరించారు. కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ అధ్యక్షురాలు డాక్టర్ ఎల్ నాగలక్ష్మి దేవి మాట్లాడుతూ స్త్రీ జన్మ ఎంతో ఉన్నతమైనదని దానిని కాపాడుకున్నప్పుడే విలువ ఉంటుందన్నారు.ఎన్‌యస్‌యస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ అని, స్త్రీ తన యొక్క విలువను కాపాడుకున్నప్పుడు భావితరాలకు గుణాత్మక, నైపుణ్యాత్మక, వైజ్ఞానిక ప్రవర్తన గలిగిన సంతతిని ఇస్తూ జీవితం సార్థకతమవుతుందన్నారు. ముఖ్యంగా ఆత్మ నిబ్బరం, ఆత్మస్థైర్యం కలిగి ఏ సమయంలో ఏ పని చేయుట ఎరిగి ముందుకు వెళ్ళుట మేలని వివరించారు. ఈ కార్యక్రమంలో గణిత అధ్యాపకురాలు సునీత, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ వెంటనే విరమించుకోవాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్రంలో ఏకైక భారీ పరిశ్రమగా ఉన్న ప్రభుత్వ రంగ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటకర్ణించాలని కేంద్ర ప్రభుత్వ విధానాన్ని జగన్ ప్రభుత్వం అడ్డుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ,ఏఐటియుసి ఆధ్వర్యంలో రేపు ఉదయం కలెక్టరేట్ ఎదుట జరగబోయే దీక్షకి సంఘీభావం తెలియజేస్తూ నగరంలోని టూ టౌన్ జోన్ పెద్ద దర్గా వద్ద సిపిఐ టూ టౌన్ జోన్ కార్యదర్శి, సహాయ కార్యదర్శి మనోహర్ రెడ్డి, అంకుశం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ రేపు జరగబోయే దీక్షలని జయప్రదం చేయాలని వారు అన్నారు. ప్రభుత్వ ఆస్తులను తెగనమే బిజెపి ప్రైవేటీకరణ విధానాలకు మద్దతిస్తున్న జగన్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని వారు తెలియజేశారు. ఈ సమావేశంలో టూ టౌన్ జోన్ సహాయ కార్యదర్శి గౌస్, కార్యవర్గ సభ్యుడు భద్రయ్య, అమీన్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల ను చదివిద్దాం.. దేశ ప్రగతిని సాధిద్దాం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆడపిల్లల చదువు ఇంటికి వెలుగు లాంటిదని, ఖచ్చితంగా ప్రతి తల్లిదండ్రులు ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, ఆడ పిల్లలు చదవడం వల్ల దేశాన్ని ప్రగతి పథంలో నడపవచ్చని జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. జాతీయ బాలికల దినోత్సవ సందర్భముగా కడపలోని కొత్త కలెక్టరేట్లో జరిగిన జాతీయ బాలికల దినోత్సవానికి ముఖ్యఅతిథిగా పిఓ డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి హాజరై అనంతరం మాట్లాడారు. బాలికలు బాగా చదువుకొని అభివృద్ధిలోకి రావాలనేది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని, అందుకోసం జగనన్న అమ్మవడి, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీవెన, జగనన్న గోరుముద్ద, తదితర పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. బాలికల సంరక్షణ కోసం దిశ యాప్ ప్రభుత్వం తీసుకు వచ్చిందని, దిశ యాప్ గురించి బాలికలందరూ అవగాహన పెంచుకోవాలన్నారు.

అన్నదాన పథకాన్ని ప్రారంభించిన ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో నిత్య అన్నదాన పథకాన్ని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మంగళ వారం ప్రారంభించారు. అలాగే దేవాలయంలో నిర్మాణదశలో ఉన్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నదాన పథకం నిధులపై ఆరా తీశారు. ప్రస్తుతం నిత్య అన్నదాన పథకానికి సంబంధించి రూ.1.82లక్షలు ఉందని ఆల య అధికారులు వెల్లడించారు. ఇందుకు స్పందించిన అవినాష్‌రెడ్డి మొత్తం రూ.2కోట్లకు మిగులు రూ.18లక్షల మొత్తాన్ని కార్యకర్తల ద్వారా అందజేస్తామని అవినాష్‌రెడ్డి హామీనిచ్చారు. అవినాష్‌రెడ్డికి ఘన స్వాగతం లభించింది. కాగా రూ.9లక్షలు విరాళం అందజేసిన జెసి సుబ్బారెడ్డి దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, దేవదాయశాఖ అధికారి శంకర్‌బాలాజీ, వేంపల్లె జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, చక్రాయపేటజెడ్పీటీసీ శివ ప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, సర్పంచు నరసింహులు, ఎంపీటీసీ శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యువజనోత్సవం

విశాలాంధ్ర-పోరుమామిళ్ళ : యువత సమాజ సేవలో కీలక పాత్ర పోషించాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణురాలు స్వర్ణలత తెలిపారు. మంగళవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ నరేష్ అధ్యక్షతన ఘనంగా జాతీయ యువజనోత్సవం నిర్వహించారు. మొదటగా స్వామి వివేకానందుని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ యువజనోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చే సిన డాక్టర్ మార్కారెడ్డి, సమాజ సేవకులు రాజోలి శ్రీధర్ రెడ్డి, మదర్ థెరిసా ఫౌండేషన్ చైర్మన్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డిలు హాజరై మాట్లాడుతూ స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకుని తమ లక్ష్యం వైపు పయనించాలన్నారు. విలువలతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. సామాజిక మాధ్యమాలతో మంచిని పెంపొం దించే ప్రయత్నం చేయాలన్నారు. పుస్తక పఠన యొక్క ప్రాముఖ్యత ను వివరిస్తూ మహనీయుల జీవితాలను చదవాలని సూచించారు. సమాజసేవ కు అంకితం అయిన పాపిజెన్ని రామకృష్ణారెడ్డిని అభినందించారు. అనంతరం కళాశాలకు ఒక కంప్యూటర్‌ను అందించారు. స్టెప్ సహకారంతో కెరీర్ గైడెన్స్ పుస్తకాలను, ఉత్తమ ప్రతిభ కనబర్చిన యువతకు ప్రశంస పత్రాలు, బహుమతులు, వివేకానందుని సాహిత్యం అందచేశారు. ఈ కార్యక్రమంలో స్టెప్ మేనేజర్ సుబ్బారాయుడు, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు, అధ్యాపకులు సులోచన, వాసు, శివ, కిరణ్ పాల్గొన్నారు.

వైఎస్సార్ కంటివెలుగు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్ర పరిధిలోని సోమిరెడ్డిపల్లె సచివాలయం పరిధిలో వైఎస్సార్ కంటి వెలుగు ద్వారా వైద్యాధికారులు స్థానిక సర్పంచ్ రామయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ కంటి వెలుగు వైద్య పరీక్షలను నిర్వహించారు. కంటి చూపు తగ్గిన ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు చేయించుకొని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ కంటి వెలుగు ద్వారా ప్రతి గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. త్వరలో వీరికి ప్రభుత్వం కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేస్తుందని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మండలంలో ఉన్న ప్రతి పంచాయతీలో వైఎస్సార్ కంటి వెలుగు పరీక్షలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా సచివాలయం కన్వీనర్ జోగయ్య, బండి సుబ్బయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-బద్వేల్ : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 26 నుండి చేపట్టబోయే యువగళం పాదయాత్రకు కడప జిల్లా ఎర్రగుంట్ల మండలం పోట్లదుర్తి గ్రామానికి చెందిన నంద్యాల వరప్రసాద్‌రెడ్డి యువగళం పాదయాత్రకు సకల సదుపాయాలు కల్పించడంతో పాటు జిల్లా సమన్వయ కార్యకర్తగా బాధ్యతలు అప్పజెబుతూ కడప రాజంపేట జిల్లాల పార్లమెంటు సభ్యులు శ్రీనివాసరెడ్డి ఆదేశించారని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. లోకేష్ పాదయాత్రలో ఏర్పాట్ల పరిశీలనతో పాటు సదుపాయాల కల్పన కూడా ఏర్పాటు చేసి బాధ్యతా యుతంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

బాలిక విద్యతోనే సమాజ అభ్యున్నతి:ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : బాలిక విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలు విద్యను అభ్యసించాలనే ప్రధాన ఉద్దేశంతో నిర్బంధ విద్య చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. బాలికలు అంటే బానిసలు కాదనే భావన పోవాలన్నారు. ఆడపిల్లలేని సమాజం అమ్మలేని అనాధ అన్నారు. మహిళల రక్షణ కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిశ చట్టాన్ని తీసుకువచ్చారన్నారు. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మొక్కలు నాటారు. అంగన్వాడి కేంద్రాలకు శానిటైజర్ కిట్లు అందజేశారు. వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, సర్పంచి బుడిగి శివయ్య, ఉపసర్పంచి తోట శివసాయి, తాసిల్దార్ బి రామమోహన్, ఎంపిడిఓ సిహెచ్ నాగార్జున రావు, ఎంపిటిసి బండారు మల్లికార్జున, సిడిపిఓ, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు బోధనా నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-పీలేరు: మండల విద్యాశాఖాధికారి యం బాలాజీనాయక్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యా యులకు,6 ,7, 8తరగతులను బోధించే ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు రెండు గంటల పాటు శిక్షణాకార్యక్రమము రెండు రోజులుగా జరిగింది. మొదటి రోజు ఉదయం ప్రధానోపాధ్యాయులు మరియు మధ్యాహ్నం తెలుగు ఇంగ్లీషు ఉపాధ్యాయులకు రెండవరోజు ఉదయం గణితము, సాంఘిక శాస్త్రము మధ్యాహ్నం విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయుల హాజరయ్యారు. యం జయరామనాయక్ మరియు యస్ ఖాదర్‌వల్లి రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించారు. ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని, విద్యనైపుణ్యాలను, మెరుగైన విద్యను అందించేటట్లు గా ఈశిక్షణ ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో మండలంలోని 15 ఉన్నత పాఠశాలలు నాలుగు గురుకుల పాఠశాలలల ఉపాధ్యాయులు సీ.ఆర్ పీలు మురళీధర్ రాజు,నాగరాజ,అశోక్ మాధవి మొదలగువారు పాల్గొన్నారు.

గిరిజన సమక్షేమం జగన్‌కే సాధ్యం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: రాష్ట్రంలో హరిజన గిరిజనల సంక్షేమం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే సాధ్యం అని ఎస్సి మానిటరింగ్ సభ్యులు తుమ్మల సురేష్, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ మరో 10 సంవత్సరాలు పొడిగింపుపై ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో దళిత గిరిజన సంఘాలు హర్షం వ్యక్తం చేస్తూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల పట్ల ముఖ్యమంత్రి కున్న అభిమానం మరోసారి రుజువైందన్నారు. జగన్‌కు దళితులు రుణపడి ఉన్నామన్నారు. దళితులకు గిరిజనులకు అడ్డు తగిలే వారికి ఎన్నికలలో డిపాజిట్లు కూడా రాకుండా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మారే వెంకటయ్య, దామర్ల సిద్ధయ్య, తుమ్మల మత్తయ్య, గురువులు, దమ్ము రఘు, డివి రమణ, లక్ష్మీనారాయణమ్మ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఛలో సిద్దేశ్వరం-సంగమేశ్వరుని విజయవంతం చేయండి

ఆర్ వి.జేపీసీ కన్వీనర్ పొత్తూరి శ్రీకాంత్

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణంలో రాయలసీమ ప్రజాప్రదర్శన ప్రచార రథానికి విద్యార్థులు ప్రజలు యువకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చలో సిద్దేశ్వరం, సంఘమేశ్వరం కార్యక్రమాన్ని రాయలసీమ ప్రజా ప్రదర్శనపేరిట ఈ నెల 28న నిర్వహిస్తున్నామని జయప్రదం చేయాలని రాయలసీమ విద్యార్థి ఐకాస కన్వీనర్ శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ పోతి రెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా రాయలసీమతో పాటు నెల్లూరు, చెన్నై వాసులకు తాగునీటి అవసరా లకు తీరుతున్నాయని, అందులో రాయలసీమకు అందుతున్న నీటి వాటా చాలా తక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కరువు సీమలో వలసలు నివారించడానికి సిద్దేశ్వరం వద్ద రోడ్ కమ్ బ్యారేజి నిర్మించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

రామాలయానికి విరాళం

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం పెద్దినేనికాల్వ గ్రామం బూడిదేటివాండ్ల పల్లి నందు పునర్నిర్మాణం చేస్తున్న రామాలయానికి వైఎస్సార్సీపీ సుండుపల్లి మండల కన్వీనర్ యర్రపురెడ్డి ఆనంద రెడ్డి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ అభివృద్ధి బోర్డు డైరెక్టర్ శ్రీమతి యర్రపురెడ్డి అజంతమ్మ కుమారుడు, యర్రపురెడ్డి అరుణ్ నాగిరెడ్డి అడిగిన వెంటనే 25,000/- విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి, ఎంపిటిసి సోమశేఖర్ రెడ్డి, బాబు రెడ్డి, పెద్దమల్లు శివ ప్రసాద్ రెడ్డి, బాబు,ప్రసాద్ రెడ్డి తరితరులు హర్షం వ్యక్తం చేశారు. బూడిదేటి పల్లి యువత కృతజ్ఞతలు తెలియజేశారు.

బేటి బచావో బేటి పడావో

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని నందలూరు, నల్లతిమ్మాయపల్లె పంచాయితీలలో మంగళవారం బేటి బచావో - బేటి పడావో కార్యక్రమాన్ని ఐసిడిసిఎల్ సూపర్ వైజర్లు విశాలాక్షి, లక్ష్మీ కాంతమ్మ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 16 నుండి 24 వ తేదీల వరకు మండలంలోని అన్ని అంగన్ వాడీ కేంద్రాలలో నిర్వహించడం జరిగిందని అన్నారు. బాలికలు విద్య పట్ల నిర్లక్ష్యం వహించరాదని, బాలికల రక్షణ కోసం అనేక చట్టాలు వున్నా ఆచరణకు నోచుకోవడం లేదని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అవుతున్నా ఆడపిల్లల చదువు, రక్షణ పట్ల చర్చించుకోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌కెలు సాయికావేరి, హిమబిందు, అంగన్ వాడీ కార్యకర్తలుశ్రీలత, వనిత, పోలమ్మ, శివపార్వతి, రోజారాణి, ప్రభావతి, ఓబులమ్మ పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాక్షస పరిపాలన: మైనారిటీ ఇంచార్జ్ అమీర్ బాబు

విశాలాంధ్ర-పీలేరు: ఆంధ్ర రాష్ట్రంలో రాక్షస పరిపాలన, ఆటవిక పరిపాలన కోన సాగతా ఉందని తెలుగుదేశంపార్టీ కడప ఇంచార్జ్ అమీర్ బాబు అన్నారు. పీలేరులో జరిగిన నారాలోకేష్ జన్మదిన వేడుకలలో ఆయన పాల్గొని విలేఖరులతో మాట్లాడుతు ఈ వ్యాఖ్యలు చేశారు. అంటూప్రజలను నమ్మబలికి అధికారం చేపట్టినజగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షాలను ఉక్కుపాదంతో అణగ దొక్కాలని ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగా పుంగనూరు నియోజకవర్గ పరిధి రొంపిచెర్ల విద్యార్థులపై అక్రమ కేసులు నమోదు చేసిజైలుకు పంపడం, రాక్షసానందం పొందుతున్నారన్నారు. తప్పు చేయక పోయిన వారిపై కేసులు నమోదు చేయడం వాళ్ళని శిక్షించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి బాబురెడ్డి, వి. శ్రీకాంత్ రెడ్డి, పురం రామమూర్తి, డి. సురేష్ కుమార్ రెడ్డి,నల్లారి రియాజ్,మల్లెల రెడ్డిబాషా,షౌఖత్ ,పి.లక్ష్మీకర్, స్పోర్ట్సమల్లి ,శ్రీనాథ రెడ్డి,చాపల సురేంద్ర, ముబారక్, డి. వెంకటరమణ రెడ్డి, లక్ష్మీకాంతం, రమాదేవి, అనురాధ, జాఫర్,వసంతల రాజా,వరంపాటి రెడ్డెప్ప రెడ్డి, ఖాజా,,రెడ్డిముని,సామియానా జయచంద్ర రెడ్డి, పురుషోత్తం రెడ్డి,వాసుదేవ రెడ్డి,అప్పస్వామి,మిట్టమీద శివ,హితేష్ ,కేజీన్ రెడ్డిబాషా,చాన్ బాషా, కాజాపీర్, హనీఫ్, ఇస్మాయిల్,అబిద్ ఆలీ,మస్తాన్, బుజ్జు,అంజాద్,పద్మావతినగర్ మురళీమోహన్, కే. సురేష్,కాదర్, గాండ్ల విజయ్ కుమార్,గురుమోహన్, నాగరాజ, లోకేష్,మహేష్,అబ్బవరం శ్రీనివా సులు,చెన్నారెడ్డి కాలనీ హరి, రమణ,శీనా, శ్రీనాథ్,తలపుల గ్రామం రమణారెడ్డి,వేపులబైలు గ్రామం వి.జనార్దన్, యుగంధర్, చంద్రి, శంకర,యర్రగుంటపల్లి గ్రామం అమరనాథ రెడ్డి, రెడ్డిశేఖర్, గోవర్ధన్ రెడ్డి, కప్పరం చంద్రయ్య, ముడుపులవేముల గ్రామం భాస్కర, సురేంద్ర,బోడెంపల్లి గ్రామం అమరనాథ రెడ్డి, అబ్బు, . బాబు, కావాలిపల్లి గ్రామం గిరిబాబు నాయుడు, కెసిఆర్,. వెంకటేష్, శేషాద్రి నాయుడు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు:కలెక్టర్

మదనపల్లిలో 50 కోట్ల భూ కబ్జా కాపాడిన కలెక్టర్ గిరీష

కూల్చివేతను మీడియాకు తెలియకుండా గోప్యతను పాటించిన మదనపల్లి రెవిన్యూ అధికారులు

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లిలో సుమారు 50 కోట్ల కబ్జా భూమిని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ కాపాడారు. ఇందుకు సంబంధించి వివరాలిలావున్నాయి. మదనపల్లి మండలం, వలసపల్లి పంచాయతీ, జవహర్ నవోదయ స్కూల్ కు సమీపంలోని బోయ కొండ ఆర్చ్ కి ఎదురుగా ఉన్న మదనపల్లి పుంగనూరు రోడ్డులోని ముంబై టు చెన్నై జాతీయ రహదారి సర్వే నెంబర్ 711/1, 711/2 సర్వే నెంబర్ లోని 8.5 లలోని భూమి మొత్తం ప్రభుత్వానిదే రికార్డులలో ప్రభుత్వ భూమి అని పక్కాగా ఉంది. ఆ భూమిపై కన్నేసిన రాజకీయ నాయకుడు ఓ లారీ అసోసియేషన్ పేరుతో మిలిటరీ పట్టా వ్యక్తి వద్ద కొన్నట్లు రికార్డులు సృష్టించి సుమారు రూ 50 కోట్ల విలువైన భూమిని ఏడాదన్నర క్రితం కబ్జా చేశారు. లారీ అసోసియేషన్ ముసుగులో అధికారం అడ్డు పెట్టుకొని అక్రమ కట్టడాలు నిర్మించారు. ఈ భూకబ్జాపై తతంగంపై సీఎం దృష్టికి కొందరి నుంచి ఫిర్యాదు వెళ్ళింది. అలాగే రెవిన్యూ మినిష్టర్, అన్నమయ్య జిల్లా కలెక్టర్ దృష్టికి కబ్జా వ్యవహారం వెళ్లడంతో కలెక్టర్ సీరియస్ అయ్యారు. అక్రమ కట్టడాలను కూల్చివేయాలని మదనపల్లి తహసిల్దార్ సి కె శ్రీనివాసులును కలెక్టర్ఆదేశించడంతో తహసీల్దార్ మంగళవారం వేకువ జామున రెవెన్యూ అధికారులను వెంటబెట్టుకొని వెళ్లి తెల్లవారే లోపే కబ్జా స్థలంలో నిర్మించిన అక్రమ కట్టడాలను జెసిబిల సాయంతో కూల్చి వేయించారు. మదనపల్లి పట్టణంలో ఈ విషయం రాకడంతో ఎటు చూసినా చర్చనీయాంగా రెవెన్యూ అధికారులు ఇలాంటి దుర్భర స్థితిలో ఉండడం గమన్నారం ఇప్పటికైనా అధికారులు కన్ను తెరిచి కబ్జాకోర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ప్రజా ప్రతి నిధులకు కొమ్ముకాస్తున్న ఇలాంటి అధికారులు వ్యవస్థలో తీవ్ర చెడ్డ పేరును మూట గట్టుకుంటు న్నారని పలువురు ప్రజా ప్రతినిధులు విమర్శిస్తున్నారు

పోలీస్ సిబ్బందికి మాస్టర్ హెల్త్ చెకప్ కార్యక్రమాన్ని ప్రారంభించినఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా పోలీస్ సిబ్బందికి మాస్టర్ హెల్త్ చెకప్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ప్రారంభించారు. పోలీసు సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట. వైద్య పరీక్షలు చేయించుకొని చికిత్స తీసుకొని సంపూర్ణ ఆరోగ్యం పంతులుగా జీవించాలని ఎస్పీ కోరారు. ఎస్పీ సూచనల మేరకు స్థానిక రాయచోటి, రాజంపేట, మదనపల్లి లో గల గవర్నమెంట్ హాస్పిటల్ వారిచే ఏర్పాటుచేసిన మాస్టర్ హెల్త్ చెకప్ కార్యక్రమాన్ని చేపట్టారు . ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సాధారణంగా పోలీసు సిబ్బంది తమ ఉద్యోగ నిర్వహణలో నిమగ్నమై తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తుంటారని జిల్లా పోలీసు సిబ్బంది సంక్షేమం దృష్టిలో ఉంచుకొని వారి సంపూర్ణ హెల్త్ చెకప్ చేయించాలనే ఉద్దేశంతో పోలీసు సిబ్బందికి హెల్త్ చెకప్ చేయడానికి ముందుకు రావడం జరిగిందన్నారు. పోలీసు సిబ్బంది అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు ఈ హెల్త్ చెకప్ కార్యక్రమ ఏర్పాటుకు విశేష కృషి చేసిన జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్., గారికి, జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పేదల సంక్షేమమే ధ్యేయంగా జగన్ పాలన:శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: జగన్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలే పేదల్ని వెతుక్కుంటూ వారి తలుపు తడుతున్నాయని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గాలివీడు మండలంలో గడప గడప కు మన ప్రభుత్వంలో భాగంగా గోపనపల్లె గ్రామంలోని గోపనపల్లె కస్బా,శివపురం వాండ్లపల్లె, నల్లాబత్తుని వాండ్లపల్లె, బండారు హరిజనవాడ, గుర్రంవాండ్ల పల్లె,సిద్ధవాండ్లపల్లె,చవటగడ్డపల్లె,లక్కిం వాండ్లపల్లె, గొల్లపల్లె, పూజారి వాండ్లపల్లె, చిన్నపరెడ్డిగారిపల్లె, బొమ్మి నాయుని గారి పల్లె,బండ కింద హరిజనవాడ, నక్కలవాండ్లపల్లెలలో నిర్వహిం చిన గడప గడపకు మన ప్రభుత్వంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎక్కువగా పథకాలు ఉండేవి కావని,ఇచ్చే అరకొర పథకాలలోనే ఎలా కత్తరించాలో చూసేవారన్నారు.ఆ ప్రభు త్వానికి,ఈ ప్రభుత్వానికి ఎంతో తేడావుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జల్లా సుదర్శన్ రెడ్డి, వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదు భూషణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్ రెడ్డి, జెడ్పీటీసీ ఖాదర్ మొహియుద్దీన్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అవుల నాగభూషణ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రమేష్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి గుమ్మ అమర్నాథ్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ నిజాంవల్లి, సర్పంచ్లు చెన్నకేశవ రెడ్డి, ఉమాపతి రెడ్డి, ఉమాప్రభాకర్, నారే మల్లికార్జున నాయుడు, చింతం రెడ్డి జానకమ్మ వైస్ సర్పంచ్ చిన్న వెంకట రమణ రెడ్డి,వాటర్ షేడ్ చైర్మన్ రమణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

విశాలాంధ్ర - రామసముద్రం : బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రామసముద్రం మండల విద్యాశాఖాధి కారిణి హేమలత ఆకాంక్షించారు.జాతీయ బాలిక దినోత్స వాన్ని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం నందు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎంఈఓ హేమలత మాట్లాడుతూ ఒకప్పుడు ఆడపిల్ల పుడితే మహాలక్ష్మి పుట్టిందనేవారని,అంతలోనే ఆడపిల్ల అనే ధోరణి వచ్చిందన్నారు. ప్రతి ఏడాది జనవరి 24 ఈ బాలిక దినోత్సవాన్ని ఓ పండుగలా జరుపుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా 10వ తరగతిలో మొదటి,ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థినీలకు గణితం ఉపాధ్యాయురాలు పి.ఇందిర నిఘంటువులను బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

లింగ వివక్ష చూపితే చర్యలు తప్పవు

విశాలాంధ్ర-కెవిపల్లి: స్థానిక మండలంలోని గ్యారంపల్లిలో జడ్పీహెచ్ఎస్ స్కూల్లో అంగన్వాడి సూపర్వైజర్ మరియు కార్యకర్తలు, మహిళా పోలీస్ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సర్తాజ్ మాట్లాడుతూ లింగ వివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. మహిళా పోలీస్ గాయత్రి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 14న జాతీయ బాలికల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సర్తాజ్, మహిళా పోలీస్ గాయత్రి ,అంగన్వాడి కార్యకర్తలు మరియు జడ్పీహెచ్ఎస్ స్కూల్ పిల్లలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పక్కాగా జరగాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ గిరీష్ పిఎస్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో అన్ని ఏర్పాట్లు పక్కాగా త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష్ పిఎస్ రెవెన్యూ, పోలీసు, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటిలోని పోలీస్ పేరడే మైదానంలో భారత గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయాలతో కలిసి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ పరిశీలించారు. భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పెరేడ్ గ్రౌండ్ ఘనంగా నిర్వహించుటకు, గ్రౌండ్ ను, డయాస్ ను పోలీస్, రెవెన్యూ, అధికారులు చక్కని అలంకరణతో సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ డాక్టర్ రాజ్ కమల్, రాయచోటి ఆర్డీఓ రంగస్వామి, మున్సిపల్ కమిషనర్ రాంబాబు, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బాలికల పరిరక్షణ అందరి బాధ్యత

- జాతీయ బాలికల దినోత్సవ ర్యాలీలో జేసి తమీమ్ అన్సారీయా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: బాలికల పరిరక్షణ అందరి బాధ్యత అని జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయా అన్నారు.జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మంగళవారం రాయచోటి ఏరియా ఆసుపత్రి వద్ద జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఏరియా ఆసుపత్రి నుంచి నేతాజీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయా మాట్లాడుతూ బాలికా సంరక్షణతో పాటు సాధికారత కల్పించే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజ్యాంగ బద్ధంగా బాలికలకు కల్పించిన హక్కులను గౌరవించాలన్నారు. ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా అవకాశాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. భ్రూణ హత్యల నిరోధాన్ని సామాజిక బాధ్యతగా తీసుకుని వ్యతిరేకించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో బాలబాలికల మధ్య తేడాలు చూపవద్ద న్నారు. చిన్నతనం నుంచే బాలికలకు అవకాశాలు కల్పించి నపుడే సమాజంలో మార్పు సాధ్యం అవుతుందన్నారు. ఆడపిల్లలకు ప్రభుత్వ పరంగా చాలా అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ర్యాలీలో డిఐఓ డాక్టర్ ఉషశ్రీ, డిప్యూటీ డిఎంహెచ్ఓ మధుసూదన్ రెడ్డి, డెమో మీడియా అధికారిని దేవ శిరోమణి, ఏఎన్ఎం, ఆశ, బాలికలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేస్తే కఠినచర్యలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ఆడపిల్లలు చదివించకుండా బాల్య వివాహాలు చేస్తే ఆ తల్లిదండ్రుల పైన కఠించిన తప్పవని సిడిపిఓ పద్మావతి పేర్కొన్నారు. జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక కస్తూర్బా గురుకుల పాఠశాలలో భేటీ పడావో బేటి బచావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లింగ వివక్ష చూపకుండా ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలని ఆమె కోరారు. ఆడపిల్లల చదువులు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కస్తూర్బా గురుకుల పాఠశాలలో అంబేద్కర్ గురుకుల పాఠశాల ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని మంచి భవిష్యత్తును అధిరోహించాలన్నారు. ఎస్సై వినోద్‌కుమార్ మాట్లాడుతూ మైనర్ బాలికలకు వివాహం చేస్తే చట్టరీత్యా నేరమని అలా చేసిన తల్లిదండ్రుల పైన కేసు కూడా నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అరుణమ్మ, తులసమ్మ, దాద్వి, ఎస్ఓ ఉమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మిట్స్ లో ఎంట్రోప్లేనియర్స్

విశాలాంధ్ర-మదరపల్లె: అంగళ్ళులోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు హౌ టూ గ్రూమ్ ఎంట్రప్రేనియర్స్ అను అంశంపై విద్యార్థు లకు సెమినార్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ గీత రెడ్డి, స్టేట్ ఛైర్ పర్సన్, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండి యన్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఇది నిజంగా పారిశ్రామికవేత్తలు, సృజనాత్మకత మరియు రిస్క్‌లను తీసుకోవడానికి మరియు ప్రపంచాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తుల యుగం అని అన్నారు. ఒక వ్యవస్థాపకుడు తమ కోసం కాకుండా ఇతరులకు అవసరమయ్యే పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని అన్నారు. కావున ప్రతి విద్యార్థి వ్యవస్థాపకుడిగా ఎదగాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కలిచర్ల వర్ధంతి

విశాలాంధ్ర-బి కొత్తకోట: తంబళ్లపల్లి మాజీ ఎమ్మెల్యే కలిచర్ల ప్రభాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతిని పార్టీలకు అతీతంగా ఆయన అభిమానులు మంగళవారం జ్యోతి చౌక్ లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాలిక్ మాట్లాడుతూ దివంగత మాజీ ఎమ్మెల్యే కలిచర్ల ప్రభాకర్ రెడ్డి తంబళ్లపల్లి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి మరువలేనివని ఆయన ప్రజలలో చిరస్థాయిగా నిలిచిపోతారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జయభారత్ రెడ్డి,వెంకట్ రెడ్డి వైసీపీ జిల్లా మైనార్టీ సెక్రటరీ మాలిక్ లోకనాథ్ రెడ్డి చిట్టా రామకృష్ణారెడ్డి స్టార్ మెన్ అమీర్ భాష మధుభూషణ్ రెడ్డి చెన్నకేశవ స్వామి సాధిక్ భాష మహమ్మద్ గౌస్ కరిముల్లా కృష్ణారెడ్డి రామిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా కలిచర్ల ప్రభాకర్ రెడ్డి వర్ధంతి



విశాలాంధ్ర-పెద్దమండ్యం: తంబళ్ల పల్లె మాజీ శాసనసభ్యులు కలిచర్ల ప్రభాకర్ రెడ్డి(అప్ప) పథమ వర్ధంతి మంగళవారం కలిచర్లలో కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆయన సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయనను స్మరించు కుంటూ ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక రమేష్ అధ్వర్యంలో ఆటల పోటీలు మరియు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పిరమ్మ సర్పంచులు భాషా, విశ్వనాథ్, తిరుపాల్, విశ్వనాథ్, రెడ్డప్ప రెడ్డి, ఎంపీటీసీలు గుర్రం రామచంద్ర, రాంరెడ్డి, నాయకులు, కేశవ, రామకృష్ణ, కోట్ల విశ్వనాథ్, జయరాం, ఘసెట్, మస్తాన్ రెడ్డి, ప్రతాప్, రెడ్డప్ప రెడ్డి, యువ నాయకులు,కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంక్యలో పాల్గొనారు

భక్తి శ్రద్ధలతో గౌస్ఏ ఆజం జండా ఊరేగింపు

విశాలాంధ్ర-కలికిరి: కలికిరి మండలం గడి గ్రామంలో ప్రతి ఏటా నిర్వహించే జెండా ఊరేగింపు కార్యక్రమం ఘనంగా గా జరిగింది, గడి జామియా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో దస్తగిర్ జండా ఉరే గింపు చేయడం జరిగింది, ఇస్లాం మతం గుర్తు గా ఈ కార్యక్రమం భక్తి సర్దలతో చేస్తున్నామని కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో జామియా మజీద్ ముత వల్లి జుబేర్ అహమ్మద్, గౌస్, జునెద్, అఫ్రోజ్, ఇస్తాక్, మాగబౌల్, ముబారక్, కరీం, నూరు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టిబి రోగులకు నిత్యావసరాలు పంపిణి

విశాలాంధ్ర -మదనపల్లి: మదనపల్లి జిల్లా ఆస్పత్రిలో చికిత్సలు పొందుతున్న టీబీ రోగులకు మంగళ వారం దాతలు నిత్యావసర సరుకులను టీబి సబ్ యూనిట్ అధికారి ప్రభాకర్ ఆధ్వర్యం లోఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ పద్మాంజలిదేవి టిబి వ్యాధి గ్రస్థులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి వైద్యులు నర్సింగ్ సూపర్‌డినెంట్, హెడ్ నర్స్‌లు, పార్థసారథి, టిబి విభాగం మదనపల్లి సిబ్బంది దయాలన్, సిబ్బాల ప్రభాకర్, సుశీల, వనజ కుమారి, జ్ఞాన తిలగం ,సురేష్

రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ సెక్రెటరీగా రెడ్డి రామ్

విశాలాంధ్ర-కలికిరి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్పంచుల సంగం జాయింట్ సెక్రటరీ గా పీలేరు నియోజకవర్గం కలికిరి మండలం మర్రి కుంట పల్లి కి చెందిన సర్పంచ్ ఏ. రెడ్డి రాము ఎన్నికయ్యారు, విజయవాడ లో జరిగిన సర్పంచుల సంగం సమావేశంలో అతనికి ఈ పదవి దక్కింది. ఈ మేరకు నియామక పత్రాలను సర్పంచుల సంగం జాతీయ అధ్యక్షులు వైవీ రాజేంద్ర ప్రసాద్,రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మి తిరుమల రావులు నియామక పత్రాలు అందించారు, ఈ సందర్భంగా రెడ్డి రాము మాట్లాడుతూ సర్పంచ్‌లా సమస్యల మీద ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

బాల్య వివాహం నేరం:సిడిపివో

విశాలాంధ్ర - సుండుపల్లె : బాల్య వివాహాలు చేయడం నేరమని ఐసిడిఎస్ సిడిపిఓ శశికళ తెలిపారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. బాల్య వివాహాలు చేసుకోవడం వలన కలిగే అనర్థాలను విద్యార్థినిలకు తెలియజేశారు. బాలికలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. విద్యతోనే సామాజిక పురోగతి వస్తుందని పేర్కొన్నారు.బాగా చదువుకుని ఉద్యోగాలు సంపాదిస్తే సమాజంలో గౌరవంతో పాటు మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. నేడు జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఆమె విద్యార్థినీలకు బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ మమత, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీ సర్పంచ్‌ల సంఘం ఆర్గనైజేషన్ సెక్రెటరీకి అభినందనలు

విశాలాంధ్ర- గుర్రంకొండ: ఏపీ సర్పంచ్‌ల సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ నియమితులైన ఎల్లుట్ల సర్పంచ్ సింగంశెట్టి లలితకు మండలంలోని పలు సర్పంచులు మండల నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి చిన్న వయసులో సర్పంచ్ గా గెలిచి రాష్ట్రస్థాయిలో పదవుల అలంకరించడం సంతోషదాయకమని సర్పంచుల యొక్క సమస్యలను యూనియన్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

వసతి గృహాలలో విద్యార్థినులను సొంత బిడ్డల్లా చూసుకోవాలి

- విద్యార్థినులలో భయాన్ని పోగొట్టి చైతన్యం తీసుకురావాలి
- వసతి గృహాల అధికారులు, సిబ్బందికి కలెక్టర్ గిరీష పిఎస్ ఆదేశం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: వసతిగృహాలలో పనిచేసే అధికారులు, సిబ్బంది విద్యార్థినులను సొంత బిడ్డల్లా చూసుకొని వారి సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను, ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయతో కలిసి వసతిగృహాలలోని బాలికల సంరక్షణపై ఎంఈఓలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మెడికల్ ఆఫీసర్లు, సిడిపివోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలో 54 బాలికల వసతి గృహాలున్నాయన్నారు. వసతి గృహాలలోని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, సిబ్బంది విద్యార్థినిలను తమ సొంత బిడ్డల కంటే ఎక్కువ ప్రేమతో చూసుకోవలసిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. వసతి గృహాలలో 80 శాతం మంది పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థినిలు విద్యను అభ్యసిస్తుంటారన్నారు. వీరికి విద్యా బోధన గావించే ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థినినీ తన కూతురు లాగా భావించి క్రమశిక్షణతో కూడిన మంచి విద్యాబుద్ధులు నేర్పాలన్నారు. జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, గురుకుల పాఠశాలలు, వసతి గృహాలలో ఉన్న విద్యార్థినుల సమస్యల పరిష్కారానికి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ మోనిటరింగ్ కమిటీ సభ్యులను నియమించడం జరుగు తుంద న్నారు. ఈ కమిటీలో మెడికల్ ఆఫీసర్, ఎంఈఓ, సిడిపిఓ, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ లు సభ్యులుగా ఉంటారన్నారు. వీరు నెలకు రెండు సార్లు 2వ, 4వ గురువారాలలో జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠ శాలలు, గురుకుల పాఠశాలలు, వసతి గృహాలలో ఉండే విద్యార్థినులతో సంప్రదించి వారి సమస్యలు గుర్తించి ఉన్నతాధికాలకు తెలియజేసి పరిష్కరిం చాలన్నారు. ప్రతి పాఠశాలలోని ప్రిన్సిపాల్ లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, పాఠశాలలో వసతి గృహాలలో కంప్లైంట్ బాక్సులు విరివిగా ఏర్పాటు చేయా లన్నారు. విద్యార్థినిలు తమ సమస్యలను ధైర్యంగా ఉపాధ్యాయులకు చెప్పలేకపోతే సమస్యలు రాసి కంప్లైంట్ బాక్స్ నందు వేయించేటట్లు చూడాలన్నారు. జిల్లా చైల్డ్ వెల్ఫేర్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కంప్లైంట్ బాక్స్ లోని సమస్యలను గుర్తించి జిల్లాస్థాయిలో నిర్వహించే జిల్లా చైల్డ్ వెల్ఫేర్ మోనిటరింగ్ కమిటీ సమావేశంలో అధికారులకు తెలియజేసి పరిష్కరించడం జరుగుతుందన్నారు. వసతి గృహాలలోని నర్సులు విద్యార్థినిలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. వసతి గృహాలలోని విద్యార్థులకు ఎటువంటి చిన్న హాని జరిగినా బాధితులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిడి జాకీర్ హుస్సేన్, బీసీ సంక్షేమ శాఖ అధికారి సందప్ప, తదితరులు పాల్గొన్నారు.

20 లీటర్ల సారాయి స్వాధీనం- ఒకరు అరెస్ట్

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మండలం, ఆవులయ్యగారి పల్లి గ్రామంలో దాడులు చేయగా మూడే జనార్దన్ అనే అతను 20 లీటర్ల సారాయి కలిగి ఉండగా అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ. వై. గురుప్రసాద్ తెలిపారు. ఈ దాడులలో సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ లు రాఘవయ్య, యోగానంద, కానిస్టేబుల్ లు సుధాకర్, లోకేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయలలో అంబేద్కర్ చిత్ర పటాలు పెట్టాలి: బాస్

విశాలాంధ్ర-పీలేరు: గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రతి ప్రభుత్వ కార్యాలయం నందు, విద్యా సంస్థల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు నివాళులర్పించి జెండా వందనం జరిపేలా కలెక్టర్ చర్యలు చేపట్టాలని విసికె పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు కోరారు. ఆయన పీలేరు లో బాస్ కార్యాలయంలో పాత్రికేయు లతో మాట్లాడుతూ గణతంత్ర రాజ్యాన్ని నిర్మించాలనే సదుద్దేశంతో రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు ఎంతో శ్రమించి ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపి భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాశారని వీరు గుర్తు చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న సమర్పించారని, దాన్ని ఆమోదించిన భారత ప్రభుత్వం 1950 జనవరి 26న రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చిందని, అప్పటినుంచి ఆ రోజును మనదేశంలో రిపబ్లిక్ డే గా జరుపు కుంటున్నామని వీరు తెలిపారు. రాజ్యాంగ రచనకు సంబంధంలేని మహనీయుల ఫోటోలు పెట్టి పూలమాలలు వేసి స్మరించుకుంటున్నారని వీరు ఆవేదన వ్యక్తపరిచారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు, ఓటు హక్కు, జీవించే హక్కు, సమానత్వ హక్కు, ఇలా ప్రజల కోసం ఎన్నో హక్కులను భారత రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిచారని, అంబేద్కర్ లేకుంటే అసలు భారత రాజ్యాంగం లేదని కావున అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యా సంస్థల్లో రిపబ్లిక్ డే రోజున అంబేద్కర్ కి నివాళులర్పించి జెండా వందనం చేసే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని వీరు కోరారు. ఈ కార్యక్రమంలో బాస్,విసికే నాయకులు ముల్లంగి కృష్ణయ్య, యర్రబెల్లి మల్లికార్జున, తంగెళ్ల నాగేంద్ర, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

వెలుగు వృద్ధాశ్రమాన్ని సందర్శించిన టిఎన్ కుటుంబం

విశాలాంధ్ర-మదనపల్లి: టీ ఎన్ కుటుంబ సభ్యులు మంగళవారం వెలుగు వృద్ధాశ్రమం సందర్శించి వృద్ధులను ప్రేమతో పలకరించి వారి యోగ క్షేమాలను తెలుసుకుని అందరు సంతోషంగా ఉన్నారనీ, మీరందరూ సదాకాలం సంతోషంగా ఉండాలని తెల్పారు. తర్వాత ప్రత్యేక పాఠశాల తరగతులను వారి యొక్క విద్యా బోధనలను గురించి తెలుసుకున్నారు. పిల్లలు తయారు చేస్తున్న అగర్బత్తీలను చూసి ప్రశంసించారు. ఇక్కడ పని చేస్తున్న సిబ్బంది ఎంతో కష్టమైన ఇష్టంగా చేస్తున్నారని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లీనా కుమారి వెలుగు కార్యకలాపాల గూర్చి తెలియజేశారు. అనంతరం టీ.ఎన్. హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇంత మంది దివ్యాంగులకు విద్యాబుద్ధులు చెప్పడం, వృద్ధులకు సేవ చేయడం ఎంతో గొప్ప విషయం అనీ వెలుగు నిర్వాహకులను అభినందించారు. అనం తరం బధిరులకు శ్రవణ యంత్రాలను, దివ్యాంగులకు వీల్ చైర్ లను అందజేశారు. వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి టీ. ఎన్. హర్షవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా దివ్యాం గులకు సేవలు చేస్తున్న ఆయాలు అయిన లక్ష్మి దేవి మరియు రమణమ్మ లకు నజరానాను అంద జేశారు. చివరిగా పిల్లలకు బిస్కెట్స్ , వృద్ధులు ఆపిల్స్ ను అంద జేశా రు. ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి , కన్వీనర్ ఆర్. భాగ్య లక్ష్మి, ప్రిన్సిపాల్ పి. లీనా కుమారి , సోషల్ వర్కర్ యం. గీత , సిబ్బంది, పిల్లలు, వృద్ధులు పాల్గొన్నారు.

విధ్వంసకర పాలన విముక్తి కోసమే లోకేష్ పాదయాత్ర: టిడిపి

విశాలాంధ్ర -రామసముద్రం: వైసీపీ ప్రభుత్వ విధ్వంసకర పాలనలో ప్రజలను విముక్తి చేయడం కోసం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టనున్నారని మదనపల్లె నియోజకవర్గ టిడిపి నాయకులు శ్రీరామినేని జయరామ నాయుడు పేర్కొన్నారు. మంగళవారం ఆయన రామసముద్రం మండలంలో పర్యటించారు. మండలంలోని చొక్కాండ్లపల్లి పంచాయతీ పురాండ్లపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 న నారా లోకేష్ తలపెట్టబోయే యువ గళం పాదయాత్రకు ఊరు వాడా ఏకమై ప్రతి గ్రామం నుండి ప్రజలు తరలివెళ్లి పాదయాత్రలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా నేడు జరుగుతున్న అరాచకాలపై ప్రజలకు కూలంకషంగా వివరించి అన్ని నియోజక వర్గాల ప్రజలకు వైకాపా పాలనలో ప్రజలు పడుతున్న బాధలను వివరిస్తూ ముందుకు సాగనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చొక్కాండ్లపల్లి పంచాయతి అధ్యక్షులు సీసీ వెంకటరమణ,శ్రీరాములు, సీనప్ప, నారాయణ, మల్లీకార్జున్ , శీన, సురేష్, శంకరప్ప, కృష్ణమూర్తి, చంద్రారెడ్డి, వెంకటరమణ , పెంచుపాడు స్వామి, మాజీ ఎంపీటీసీ చలపతి నాయుడు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-బి.కొత్తకోట: బి కొత్తకోట ఇందిరమ్మ కాలనీలోని సచివాలయం 5లో మంగళవారం ఐసిఐసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇండియన్ విజన్ ఇన్ స్టూట్ చెన్నై వైద్యులుచే ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంకు ప్రజల నుంచి స్పందన లభించింది. 132 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు ఐసిఐసి ఫౌండేషన్ అధికారిని సాయి కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐసిఐసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు చేయడానికి ముందు ఉంటామన్నారు. కార్యక్ర మం లో వైద్య సిబ్బంది అనూష ఐశ్వర్య కళారంజిని స్థానిక ఏఎన్ఎం సీతామహాలక్ష్మి ఆశా వర్కర్లు శ్రీదేవి, అమరావతి పాల్గొన్నారు.

లోకేష్ యువగళం రాష్ట్ర భవిష్యత్తుకు నాంది

- యువ గళం విజయవంతం కావాలని ప్రసాద్ బాబు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తెలుగుదేశం పార్టీ యువనాయకులు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టనున్న యువ గళం కార్యక్రమం రాష్ట్ర భవిష్యత్తుకు నాంది పలుకు తుందని మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయ చోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొనే దిశగా, రాష్ట్ర భవిష్యత్తు కోసం ఈ నెల 27 న లోకేష్ చేపట్టనున్న యువ గళం కార్యక్రమం విజయవంతం కావాలని కోరుతూ మంగళవారం రాయచోటి పట్టణంలోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రసాద్ బాబు 101 కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ లోకేష్ యువగళానికి రాష్ట్ర ప్రజలే దళమని అన్నారు. కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు 400రోజులు 4000కిలోమీటర్లు యువగళం పాద యాత్ర కొనసాగుతుందన్నారు. పాద యాత్రను టీడీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు భారీ స్థాయిలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అధికార పార్టీ అరాచకాలపై ఉక్కు పాదం మోపేందుకు యువ నాయకుడు పాదయాత్ర చేయడం అభినందనీయమన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు అడుగుజాడల్లో అయన తనయుడు లోకేష్ బాబు నడుస్తూ ప్రజాసంక్షేమం కోసం పోరాడుతున్నారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి టీడీపీ హయంలోనే పురుడుపోసుకుందన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏ ఒక్క మంచి కార్యక్రమం కూడా వైఎస్ జగన్ చేపట్టలేదని అన్నారు. అన్ని రంగాలు అభివృద్ధిచెందాలన్నా, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలన్నా చంద్రబాబు ను మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం వుందన్నారు.యువగళం పాదయాత్రకు ఎలాంటి అవరోధాలు ఎదురవకుండా దిగ్విజయంగా కొనసాగేలా ఆశీర్వదించాలని ఆంజనేయ స్వామిని ప్రార్థించినట్టు ప్రసాద్ బాబు తెలిపారు. అదే విధంగా బండ్లపెంట దర్గాలోనూ ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా మైనారిటీ నాయకులు మయాన ఇర్షాద్ ఖాన్,మాజీ సర్పంచ్ మల్లికార్జున, లాయర్ సతీష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు ఖాదర్ హుస్సేన్, ఖలీల్,మాజీ కౌన్సిలర్లు రషీద్, నాగేంద్రరావు, సహదేవ,టీడీపీ నాయకులు మన్నేరు రామాంజ నేయులు,టీడీపీ మైనారిటీ నాయకులు ఖాదర్ బాస్, రోటరీ ఫారూఖ్, భాష, లారీ భాష, అన్వర్, ముత్తుకూరు రఫీ, షఫీ,ఖాదరవలీ,బాబయ్య,నాగేంద్ర,రాజశేఖర్, అప్రోజ్, బడిశెట్టి రవి,కిషోర్,విశ్వనాథ, కేసీ ప్రసాద్, పాత రాయచోటి మస్తాన్, బండకింద మనోహర్, మంగ్లి సతీష్ , కటారు శివ,పవన్ , రోబో, దుర్గ, కొట్టే ప్రవీణ్, సురేష్, ధనుంజయ్,చెన్నకృష్ణ నాయుడు, రమంజులు నాయుడు, జనార్దన్, రమణ, హబీబ్, మధు,వాకా వాసు, ముని, రామచంద్ర, నాని, రెడ్డయ్య, శివ,ఎర్ర శివ,పురం రెడ్డయ్య,నాగార్జున,శ్రీనివాసులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలను నడపొద్దు..

విశాలాంధ్ర -సుండుపల్లి : అన్నమయ్య జిల్లా సుండుపల్లె వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడపరాదని సురక్షితంగా ఇంటికి చేరాలని సుండుపల్లె ఎస్సై రామకృష్ణ, అన్నమయ్య జిల్లా రోడ్ భద్రతా అధ్యక్షురాలు రెడ్డెంజెలు పేర్కొన్నారు. సోమవారం స్థానిక పోలీసుస్టేషన్ లో కరపత్రాలను ఆవిష్కరించారు. ఆటో డ్రైవర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లు పరిమితి కి మించి లోడును తో వాహనాలను నడపరాదన్నారు. వాహనంలో నడిపినప్పుడు నేషనల్ హైవే నందు ఇతర మార్గాలలో రోడ్డు నిబంధనలను పాటించి వాహనాలను సురక్షితంగా నడపాలన్నారు. ఎటువంటి ఆలోచనలు పెట్టకుండా ప్రశాంతమైన మనస్తత్వంతో కలిగి గమ్యానికి చేరుకో వాలన్నారు. ప్రతి డ్రైవర్ లైసెన్సు కలిగి ఉండాలన్నారు వాహనానికి ఇన్సూరెన్స్ సకాలంలో చేయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమ ంలో రోడ్ భద్రతా ఎన్జీఓ జిల్లా కార్యవర్గం షేక్ మున్నా, లక్ష్మీనారాయణ, మణికంత, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ తిమ్మసాని పరామర్శించిన ఏపీఆర్ఎస్ అధ్యక్షులు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: మాధవరం గ్రామానికి చెందిన వైఎస్సార్సీపి నాయకులు మాజీ ఎంపీటీసీ తిమ్మసాని గంగిరెడ్డి ని సోమవారం ఏపీ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి వెంకట శివారెడ్డి పరామర్శించారు.మాజీ ఎంపిటిసి తిమ్మారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మెరుగైన చికిత్స అనంతరం హాస్పిటల్ నుండి ఇంటికి వచ్చిన సందర్భంగా కసిరెడ్డి వారిని కలిసి పరామర్శిం చారు.వారికి ఏపీ రెడ్డి సంఘం నిరంతరం అండగా ఉంటుందని తెలియజేశారు. ఈకార్యక్ర మంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివగంగ రెడ్డి దండు ధర్మారెడ్డి, రాజగోపాల్ రెడ్డి శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింగ వివక్ష నుండి ఆడపిల్లను కాపాడుదాం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మగ ఆడ అనే తేడా లేకుండా లింగ వివక్ష నుండి ఆడపిల్లను కాపాడి మంచి భవిష్యత్తును ఇవ్వాలని కొనంపేట వైద్య అధికారి సిద్దయ్య పేర్కొన్నారు. జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం కోనంపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులచే భేటీ పడావో బేటి బచావో కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిద్దయ్య మాట్లాడుతూ ఆడపిల్ల దేశానికి ఎంతో ఉపయోగపడే విధంగా బాగా చదివించి మంచి భవిష్యత్తును ఇవ్వాలన్నారు. దేశంలో ఆడపిల్ల అత్యంత ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్నారని ఎంతోమంది కలెక్టర్లు ఎస్పీలు డాక్టర్లు ఇంజనీర్లు క్రీడాకారులుగా ఎదగడమే కాకుండా ఓ బిడ్డకు తల్లిగా జన్మనిస్తోందని అలాంటి ఆడపిల్లలు బాగా చదివించి మంచి భవిష్యత్తును అందిస్తామని ఆయన అన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఆడపిల్లలు చదివించి వారి భవిష్యత్తుకు బంగారు బాటగా నిలవాలని ప్రతి తల్లిదండ్రులను కోరుతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుబ్బరాయుడు, సిహెచ్ఓ రవీంద్ర, రామచంద్ర, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లవ కుమార్, కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమరశీల విద్యార్థి ఉద్యమాల రథసారథి భారతదేశ విద్యార్థి లోకానికి స్ఫూర్తిని, చైతన్యాన్ని కలిగించి సంఘటిత శక్తిగా ముందుకు నడిపించే చోదకశక్తి అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ అని అన్నారు .రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు దాటింది విద్యార్థులకు యువకులకు వరాల జల్లులు కురిపించిన జగన్ ప్రభుత్వం నేతి బీరకాయలో నెయ్యి రుచి చూడమంటూ మళ్లీ మన ప్రభుత్వం రావాలన్నారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులతో పాటు అన్ని రంగాలలోని పోస్టులను భర్తీ చేస్తామని చెప్పి ఇప్పటికీ డీఎస్సీ నోటిఫికేషన్లు వదలలేదన్నారు.ఈ క్రమంలోనే ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రథమ మహాసభలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రవీంద్ర ,మణికంఠ, నారాయణ ,మధు ,ధనుంజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో అన్నదాతలే కీలకం

విశాలాంధ్ర-తొండూరు: దేశాభివృద్ధిలో అన్నదాతలే కీలకమని మదూరు మాజీ సర్పంచ పల్లె ప్రకాశ్‌రావు అన్నారు. మండలంలోని మదూరు గ్రామ సచివాలయం వద్ద మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన కేలండరును ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సువిశాలమైన భారతదేశంలో రైతు లేనిదే రాజ్యంలేదన్నది అక్షర సత్యమన్నారు. దేశ జనాభాలో 70శాతం మంది రైతులు వ్యవసాయంపై జీవనం సాగిస్తున్నా రన్నారు. అన్నదాతలను ఆదుకోవడం ప్రభుత్వాల బాధ్యతన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు మురళి, వెల్ఫేర్ అసిస్టెంటు షేక్ బాబ్జాన్, డిజిటల్ అసిస్టెంటు గౌస్, సెక్రటరీ వెంకటేశ్, సర్వేయర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్ లక్ష్మి ని వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: వాలంటీర్ లక్ష్మి ని వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని పౌరహక్కుల సంఘం నాయకులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా లోని కంభం వారి పల్లె గర్నిమిట్టకు చెందిన నారకట్ల మునిరాజ, నాగేశ్వరి భార్య భర్తలు వీరు కూలిపని చేసుకొని జీవించేవారన్నారు.. నాగేశ్వరీ తల్లి దండ్రులు కరోనాతో చనిపోయారని వారికి ప్రభుత్వ సాయం అందిందన్నారు. అది తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన ముత్యాల నరసింహులు వారి దగ్గరి నుండి 30000రు లు తీసుకున్నాడని ఆ డబ్బు ఎన్నిసార్లు అడిగినా తిరిగి ఇవలేదన్నారు. నరసింహులు భార్య లక్ష్మి స్థానికంగా సచివాలయం వాలంటీర్ నా భర్తను డబ్బు అడిగే దైర్యం ఉందా నీకు అని నాగేశ్వరీ తన ఇంటికి పిలుపించుకొని అసభ్యంగా దూషించి చెప్పుతో కొట్టిందన్నారు అంతేకాకుండా నీ డబ్బులు నువు వదు లుకో లేకుంటే చచ్చి పో ప్రభుత్వ సాయం నీకు ఏమి రాకుండా చేస్తా అనిబెదిరించింది. . నాగేశ్వరి మనస్థాపం చెంది 09.01.23న తన ఇంట్లో ఉరి వేసుకొని చనిపోయిందన్నారు. పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. 306ఐపీసీ నమోదు అయినా పోలీస్ లు ఇంతవరకు నిందితురాలిని అరెస్ట్ చేయలేదన్నారు. మృతురాలి భర్త పోలీస్ స్టేషన్ కు వెళితే ఎక్కడైనా ఉంటే చూపి అరెస్ట్ చేస్తాము అని వెకిలిగా పోలీస్ లు అంటున్నారని మృతురాలి భర్త అనడం చూస్తే పోలీస్ లు ఈ సంఘటనను ఎంత చులకనగా చూస్తున్నారో అర్థం అవుతోందన్నారు. నిందితురాలిని,ఆమె భర్తను అరెస్ట్ చేయకుంటే కెవి పల్లె పోలీస్ స్టేషన్ దగ్గర బాధితులతో ధర్నా చేస్తామని ప్రధాన కార్యదర్శి పౌర హక్కుల సంఘం రవిశంకర్, ఉపాధ్యక్షులు పి.రెడ య్య, పి.రామచంద్ర రాష్ట్ర ప్రచార కార్యదర్శి బహుజన టీచర్స్ అసోసియేషన్ మృతురాలి భర్త,వారి బంధువులు తెలియజేశారు.

భ్రూణ హత్యలు నివారించాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: భ్రూణ హత్యలు నివారించాలనీ కాంగ్రెస్ పార్టీ రాయచోటి నియోజకవర్గం ఇంచార్జ్ అల్లా బకస్ సీఎల్పీ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 2009 లో జనవరి 24 ను జాతీయ బాలికా దినంగా నాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందనీ తెలిపారు.బాలికల పట్ల సమాజం చూపుతున్న వివక్షను రూపు మాపడమే దీని లక్ష్యం అని ఒకప్పుడు ఆడపిల్ల పుడితే లక్ష్మీ దేవి పుట్టింది అనేవారు. నేడు ఆడపిల్ల భారం అనే భావన వచ్చింది .దీని వలన ఆడపిల్లల భ్రూణ హత్యలు పెరిగాయని పేర్కొన్నారు . 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో ప్రతి వెయ్యి మంది పురుషులకు 940 మంది స్త్రీలు ఉన్నారని అంచనా.బాలికా సంరక్షణతో పాటు సాధికారత కల్పించే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజ్యాంగ బద్ధంగా బాలికలకు కల్పించిన హక్కులను గౌరవించాలన్నారు. ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా అవకాశాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం 1.5.2013 న బంగారు తల్లి పథకాన్ని ప్రారంభించింది.కుటుంబాల్లోని బాలికకు పోష్టికాహారం, ఆరోగ్య సంరక్షణ, బాలిక విద్యను ప్రోత్సాహించడం, ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులను ప్రోత్సహించడం, ఆడ శిశువుల భ్రూణ హత్యలను నివారించడం - బంగారు తల్లి ప్రయోజనాలు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ఈ మంచి పథకాన్ని చంద్రబాబు ప్రభుత్వం రద్దు చేయడం, జగన్ ప్రభుత్వం పునరుద్ధరించక పోవడం దురదష్టకరం .బాలిక, మహిళా సాధకారత పట్ల మోదీ, జగన్ ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే బంగారు తల్లి పథకాన్ని పునరుద్ధరించాలని ఆయన అన్నార్రు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్న కృష్ణ ,మండల అధ్యక్షుడు నాగయ్య,తాలూకా మహిళా అధ్యక్షురాలు రవణమ్మ, మండల మహిళా అధ్యక్షురాలు నాగ లత తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమానికి సహాయ సహకారాలు అందిస్తా: కే.కే. రెడ్డి



విశాలాంధ్ర -రాజంపేట: పేద ప్రజల సంక్షేమానికి తమ వంతు బాధ్యతగా, జన్మనిచ్చిన పెద్ద కారంపల్లి పంచాయతీ అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించడానికి ఎప్పుడు ముందు ఉంటానని పెద్ద కారంపల్లికి చెందిన ప్రవాసాంధ్రులు కే.కే. రెడ్డి అన్నారు. మంగళవారం పెద్ద కరంపల్లి ఎంపీటీసీ వరద రాజుతో కలిసి కే.కే. రెడ్డి నివాసంలో కలిసి పెద్ద కారంపల్లి పంచాయతీ అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా కే.కే. రెడ్డి మాట్లాడుతూ పుట్టి పెరిగిన, సొంతూరి అభివృద్ధి కోసం, పేద ప్రజల సంక్షేమానికి తన వంతు ఆర్థిక సహాయ సహకారాలు అందించడానికి అన్నివేల ముందు ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రధానంగా పెద్దకాయంపల్లిలో నిర్మాణంలో ఉన్న ఆలయ అభివృద్ధికి, తాగునీటి కోసం, విద్యాభివృద్ధి కోసం ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పంచాయతీలో ఉన్నటువంటి ప్రధానమైన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రాజకీయాలకు అతీతంగా పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేకే రెడ్డి సోదరుడు సుబ్బారెడ్డి, శివరామిరెడ్డి, నారాయణరెడ్డి, సుబొద్ రెడ్డి పాల్గొన్నారు.